జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జీలు మరియు మండల రిపోర్టర్లు కావలెను.
అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు
9440231967, 7989694528

రంగారెడ్డి | బుధవారం 25 జూన్ 2025 | సంపుటి : 15 | సంచిక : 264 | వెల: రూ.5 | పేజీలు: 08 | RNI NO.APTEL/2010/36516

విక్రం సంవత్సరం - పింగళ 2081, ఆషాఢము 3 ఇండియన్ సివిల్ క్యాలెండర్ - 1946, ఆషాఢము 17 పుర్ణిమంతా - 2081, ఆషాఢము 16 అమాంత - 2081, ఆషాఢము 3 తిథి శుక్లపక్షం తదియ నక్షత్రం పుష్యమి

Published from GUNTOORU, VIJAYAWADA, VISHAKAPATANAM, TIRUPATHI http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com



## నిరుద్యోగ భృతి హామీ ఎక్కడ?

- లెక్కలు వేసి మరీ బాండ్లు ఇచ్చారు కదా.. ఇప్పుడేమైంది?
- మేనిఫెస్టోలో చెప్పడమే కాదు.. బాండ్లు కూడా ఇచ్చారు కదా?
- ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల సంగతేంటి?
- కూటమి ప్రభుత్వానికి వైఎస్ జగన్ ప్రశ్నలు
- 'యువత పోరు' సక్సెస్‌పై హర్షం
- 'యువత పోరు' విజయవంతానికి సహకరించిన అందరికీ వైఎస్ జగన్ అభినందనలు

# జులై 1 నుంచి ఇంటింటికీ వెళ్లాలి

- ఏడాది పాలనపై వివరించాలి
- ఎమ్మెల్యేలకు సీఎం చంద్రబాబు ఆదేశం
- పోలవరం-బనకచర్ల ప్రాజెక్ట్‌కి కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరం
- రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణ
- ప్రతి మండలంలో అన్నక్యాంటీన్లు
- 6,497 మినీ అంగన్‌వాడీలను అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్
- మంత్రి వర్గ సమావేశంలో సీఎం చంద్రబాబు



**అమరావతి**

పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌కి కేంద్ర ప్రభుత్వ జోక్యం అవసరం సీఎం చంద్రబాబు తెలిపారు. ఈ విషయం అర్థమయ్యేలా చెప్పేందుకు అవసరమైతే కేంద్రం ద్వారా ఓ సమావేశం ఏర్పాటు చేద్దామని చెప్పారు. సున్నితమైన పోలవరం-బనకచర్ల అనుసంధాన ప్రాజెక్ట్‌పై నేతలు పూర్తి అవగాహనతో జాగ్రత్తగా మాట్లాడాలని దిశానిర్దేశం చేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధ్యక్షతన మంగళవారం రాష్ట్ర సచివాలయంలో కేబినెట్ సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో పలు కీలక అంశాలపై సీఎం చంద్రబాబు మంత్రి

- మిగతా3లో



## ఆర్జేడీ జాతీయ అధ్యక్షుడిగా లాలూ ప్రసాద్ యాదవ్

ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో లాలూ ప్రసాద్ పునఃనియామకం

## 'ఇక బీజేపీలో చేరికా?' కుండబద్దలు కొట్టేసిన శశిథరూర్

"ప్రధాని మోదీ చొరవతో.. ఇతర దేశాలతో భారత్ సంబంధాలు మెరుగుపడ్డాయి.



# ఉద్యోగుల పక్షపాతి సీఎం చంద్రబాబు

- రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత
- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారు.
- ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నారు
- గత ప్రభుత్వం ఉద్యోగులను ఎంతో వేదనకు గురి చేసింది.



**అమరావతి**

రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగుల పాత్ర కీలకమని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి ఎస్.సవిత తెలిపారు. ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సీఎం చంద్రబాబునాయుడు అధిక ప్రాధాన్యమిస్తున్నారన్నారు. అమరావతిలోని రాష్ట్ర సచివాలయంలో మంత్రి సవితను ఏపీ ఎన్జీవో అసోసియేషన్ అధ్యక్షుడు ఎ.విద్యాసాగర్, ఇతర సభ్యులు మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు.

- మిగతా3లో

## రైల్వే టికెట్ ఛార్జీల పెంపు.. జులై 1 నుంచి అమల్లోకి!

రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు



## గుంటూరు వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా అంబటి రాంబాబు

వైసీపీలో కీలక నియామకం

అంబటి రాంబాబుకు గుంటూరు పశ్చిమ బాధ్యతలు

వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ప్రకటన విడుదల



## పవన్ కల్యాణ్ పోటీ చేయడం కాదు.. ప్రచారమే అక్కడ స్టాలిన్ పాలనకు ముగింపు పలుకుతుంది!

పవన్ కల్యాణ్‌పై డీఎంకే మంత్రి శేఖర్ బాబు వ్యాఖ్యలతో రాజుకున్న రాజకీయ వివాదం

శేఖర్ బాబుకు కౌంటర్ ఇచ్చిన తమిళనాడు బీజేపీ అధికార ప్రతినిధి ఏఎన్ఎస్ ప్రసాద్

పవన్ ప్రచారంతో కొళత్తూరులో డీఎంకే ఆధిపత్యానికి తెరపడుతుందన్న ప్రసాద్

2026లో కొళత్తూరులో సీఎం స్టాలిన్ గెలుపుపైనా బీజేపీ నేత సవాల్

మదురై సభలో పవన్ ప్రసంగం డీఎంకేలో భయం పుట్టించిందన్న ఆరోపణ

డీఎంకే హిందూ వ్యతిరేక విధానాలు అవలంబిస్తోందని బీజేపీ విమర్శ



**గుంటూరు**

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తమిళనాడు మంత్రి, డీఎంకే నేత శేఖర్ బాబు చేసిన వ్యాఖ్యలు రాజకీయ దుమారం రేపాయి. ఈ వ్యాఖ్యలపై తమిళనాడు బీజేపీ అధికార ప్రతినిధి ఏ.ఎన్.ఎస్. ప్రసాద్ తీవ్రంగా స్పందించారు. పవన్ కల్యాణ్ చెన్నై నియోజకవర్గం నుంచి పోటీ చేస్తే గెలవగలరా? అని శేఖర్ బాబు ప్రశ్నించడాన్ని ప్రసాద్ తప్పుబట్టారు. పవన్ పోటీ చేయనవసరంలేదు... కొళత్తూరు నియోజకవర్గంలో ఆయన ప్రచారం చేస్తే చాలు... అక్కడ డీఎంకే ఆధిపత్యానికి ముగింపు పలకడంలో ఆ ప్రచారం నిర్ణయాత్మక పాత్ర పోషిస్తుందని ప్రసాద్ అన్నారు. ముందుగా 2026 అసెంబ్లీ ఎన్నికల్లో ముఖ్యమంత్రి ఎం.కే. స్టాలిన్ గెలుపుపై దృష్టి సారించాలని శేఖర్ బాబుకు ఆయన సవాల్ విసిరారు. గతాన్ని గుర్తుచేస్తూ, 2011 అసెంబ్లీ ఎన్నికల్లో ఎం.కే. స్టాలిన్ కొళత్తూరులో కేవలం 2,734 ఓట్ల స్వల్ప తేడాతో గెలుపొందారని ప్రసాద్ గుర్తు చేశారు. ఆ ఎన్నికల్లో స్టాలిన్‌కు 68,677 ఓట్లు (48.35 శాతం) రాగా, ఏఐఏడీఎంకే అభ్యర్థి సైదై దురైస్వామికి 65,943 ఓట్లు (46.43 శాతం) వచ్చాయని ఆయన తెలిపారు. ఈ విషయాన్ని శేఖర్ బాబు మరచిపోయారని ఎద్దేవా చేశారు. డీఎంకే ప్రజాదరణ తగ్గుతుంటే, శేఖర్ బాబు ఇలాంటి సవాళ్లు విసరడం హాస్యాస్పదంగా

- మిగతా3లో




## ఇక త్రివిధ దళాధిపతికి కీలక అధికారాలు

- ఉత్తర్వులు జారీ చేసిన రాజ్ నాథ్ సింగ్
- సీడీఎస్‌కు కీలక అధికారాలు కట్టబెట్టిన రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్
- త్రివిధ దళాలకు ఉమ్మడి ఆదేశాలు జారీ చేయనున్న చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్
- గతంలో ఉన్న వేర్వేరు ఆదేశాల జారీ విధానానికి స్వస్తి
- సాయుధ దళాల ఆధునికీకరణ, సమన్వయం పెంచడమే లక్ష్యం
- థియేటరైజేషన్ నమూనా అమలులో ఇది కీలక పరిణామం

# వైసీపీకి కలిసి రాని కాలం

**గుంటూరు**

వైసీపీలో నేతలు ఎందుకు భయపడుతున్నారు? పల్నాడు టూర్ వ్యవహారం అధినేతతోపాటు కేడర్‌కు చిక్కులు తెచ్చిపెట్టిందా? ఈ వ్యవహారంపై మాట్లాడేందుకు కీలక నేతలు ముఖం చాటేస్తున్నారా? పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉండాలని కేడర్ ఆలోచన చేస్తోందా? అవుననే సంకేతాలు బలంగా వినిపిస్తున్నాయి. అధినేత అనేవారు జాగ్రత్తగా అడుగులు వేయాలి. ఆవేశంతో నిర్ణయాలు తీసుకుంటే నేతలేకాదు.. చివరకు కేడర్ సైతం దూరం అవుతుంది. వైసీపీకి ఇప్పుడు అలాంటి పరిస్థితి ఎదురైంది. పల్నాడు టూర్ వ్యవహారంలో కీలక నేతలపై గుంటూరు జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆ టూర్‌లో జగన్ ప్రయాణిస్తున్న వాహనం కిందపడి ఓ వ్యక్తి చనిపోవడంతో కలకలం రేపింది. దీనికి సంబంధించి సాక్షాలు బయటపెట్టి కేసు నమోదు చేశారు పోలీసులు. ఏ1 రమణారెడ్డి కాగా, ఏ2గా జగన్ పేరు



ప్రస్తావించారు. హత్య కిందకు రాని కల్పబుల్ హోమీ సైడ్ సెక్షన్ కింద కేసు రిజిస్టర్ అయ్యింది. అంటే ఒక వ్యక్తికి చావుకు కారణమైనప్పుడు ఆ తరహా సెక్షన్ ఉపయోగిస్తారు. ప్రస్తుతం పల్నాడు పోలీసులు అదే చేశారు. ఈ కేసు నమోదు చేయడానికి ముందు ఆ సెక్షన్‌పై కూలంకుషంగా చర్చించిన తర్వాత నిర్ణయం

- మిగతా3లో

# ‘ఇక బీజేపీలో చేరికా?’ కుండబద్ధలు కొట్టేసిన శశిథరూర్



జపీయూష్ గోయల్‌తో సెల్ఫీ దిగడం, ఎన్డీయే ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌ను ఆకాశానికి ఎత్తడం, భారత ప్రధాని నరేంద్ర మోదీని పొగడడం, అదే తరుణంలో కాంగ్రెస్‌తో విభేదాలున్నాయని అంగీకరించడం.. ఇవన్నీ వేటికి సంకేతాలుగా భావించొచ్చు!. ఇదే విషయాన్ని తిరువనంతపురం ఎంపీ శశిథరూర్ వద్ద ప్రస్తావించగా.. ఆయన చిరునవ్వుతో అదేం లేదంటున్నారు. తాజాగా .. సోమవారం(జూన్ 23న) %ఱష్ట్రవ ఎఱఅఎబ% పత్రికలో శశిథరూర్ రాసిన ఓ వ్యాసం పబ్లిష్ అయ్యింది. ఆపరేషన్ సిందూర్.. ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వం చేపట్టిన విదేశాంగ ప్రచారం భారతదేశ ఐక్యతను, సంకల్పాన్ని సూచించిందని ఆ కథనంలో థరూర్ రాశారు. ఈ వ్యాసాన్ని ప్రధానమంత్రి కార్యాలయం కూడా షేర్ చేయగా.. బీజేపీ అధికార ప్రతినిధి ప్రదీప్ భండారీ స్పందిస్తూ “శశిథరూర్ వ్యాఖ్యలు కాంగ్రెస్‌లోని లోపాలను.. ఆ పార్టీలోని విభేదాలను బహిర్గతం చేశాయి” అని అన్నారు. ఈ నేపథ్యంలో ఈ పరిణామాలన్నీ బీజేపీలో చేరికకు సంకేతాలుగా భావించొచ్చా? అని మంగళవారం ఎదురైన ప్రశ్నకు కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ స్పందించారు. ఇవేవీ నేను బీజేపీలో చేరతానన్న సంకేతం కాదని స్పష్టత ఇచ్చారాయన. “విదేశాంగ మిషన్ విజయాన్ని మాత్రమే నేను ఆ వ్యాసంలో ప్రస్తావించా. ఇది అన్ని పార్టీల ఐక్యతను ప్రతిబింబించే విషయం మాత్రమే” అని అన్నారాయన. “ప్రధాని మోదీ చొరవతో.. ఇతర దేశాలతో భారత్ సంబంధాలు మెరుగుపడ్డాయి. అయితే ఇది బీజేపీనో, కాంగ్రెస్ తీసుకొచ్చిన విదేశాంగ విధానం కాదు. ఇది భారతదేశ విదేశాంగ విధానం. సుమారు 11 ఏళ్ల కిందట పార్లమెంట్‌లో విదేశాంగ వ్యవహారాల కమిటీ చైర్మన్‌గా ఉన్నప్పుడు కూడా ఇదే విషయం చెప్పాను. అంత మాత్రాన నేను ప్రధాని మోదీ పార్టీలో చేరతానని కాదు. ఇది జాతీయ సమైక్యతకు సంబంధించిన ప్రకటన మాత్రమే” అని కుండబద్ధలు కొట్టారాయన. అంతకుముందు.. కాంగ్రెస్ అధిష్టానంతో తనకు కొన్ని విషయాల్లో విభేదాలు ఉన్న మాట వాస్తవమేనని, అయితే అవి నాలుగు గోడల మధ్య చర్చించుకుంటే పరిష్కారం అయ్యే విషయాలేనని, వాటి గురించి సమయం వచ్చినప్పుడు చెబుతానని థరూర్ మీడియా ముఖంగా ప్రకటన చేశారు.“ గత నాలుగేళ్లుగా కాంగ్రెస్ కార్యకర్తలు నా విజయంలో కీలక పాత్ర పోషించారు. నేను ఇప్పటికీ కాంగ్రెస్‌కు విదేయుడినే. పార్టీకి అవసరమైతే పెద్ద పాత్ర పోషించడానికి సిద్ధంగా ఉన్నాను. ఇతర పార్టీలో చేరే ఆలోచన ఏమాత్రం లేదు” అని ఆ సమయంలో అన్నారయన. అలాగే, తాను ప్రజాస్వామ్యవాదిగా, మతతత్వానికి వ్యతిరేకంగా, సామాజిక న్యాయాన్ని నమ్మే వ్యక్తినంటూ గతంలోనూ ఆయన చాలాసార్లు చెప్పుకొచ్చారు. ఇదిలా ఉంటే.. మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న విదేశాంగ విధాన్ని కాంగ్రెస్ తీవ్రంగా తప్పుబడుతోంది. అయితే ఆ పార్టీ సీనియర్ సభ్యులు థరూర్ మాత్రం అందుకు భిన్నంగా ఆకాశానికి ఎత్తుతున్నారు. అలాగే.. ట్రంప్ మధ్యవర్తిత్వం ప్రకటన విషయంలో కాంగ్రెస్ లైన్‌కు భిన్నంగా థరూర్ వ్యవహరించడమూ తీవ్ర చర్చనీయాంశంగా మారింది. అయితే థరూర్ తాజా వ్యాఖ్యలతో ఆయన బీజేపీలో చేరతారన్న ఊహాగానాలకు తాత్కాలికంగా తెరపడినట్లయ్యింది.

# భారత్ భూభాగాలను తప్పు చూపించిన కాంగ్రెస్




**న్యూఢిల్లీ :** ఇటీవల సోషల్ మీడియాలో, ముఖ్యంగా యూట్యూబ్ షార్ట్స్ వీడియోల ద్వారా, భారత రాజకీయ పార్టీలపై భౌగోళిక తప్పిదాలకు సంబంధించిన ఆరోపణలు వైరల్ అవుతున్నాయి. భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ భారతదేశ భౌగోళిక సరిహద్దులను తప్పుగా చూపించిందనే విమర్శలను లేవనెత్తుతుంది.సోషల్ మీడియా పోస్టుల ప్రకారం, కాంగ్రెస్ పార్టీ బెలగావి, తెలంగాణలో నిర్వహించిన కార్యక్రమాలలో భారతదేశ భౌగోళిక మ్యాప్‌ను తప్పుగా చిత్రీకరించిందని ఆరోపణలు వచ్చాయి. పాకిస్తాన్ ఆక్రమిత కాశ్మీర్ , అక్సాయ్ చిన్ లాంటి ప్రాంతాలను పాకిస్తాన్ లేదా చైనా భాగంగా చూపించినట్లు విమర్శలు ఉన్నాయి. ఈ ఆరోపణలు రాజకీయ ప్రత్యర్థులు, సోషల్ మీడియా వినియోగదారులచే విస్తృతంగా ప్రచారం చేయబడ్డాయి. అయితే, ఈ ఆరోపణలు పూర్తిగా వాస్తవమా లేక రాజకీయ కోణంలో వక్రీకరించబడినవా అనేది తెలియాల్సిన అవసరం ఉంది.భారతదేశ భౌగోళిక సరిహద్దులు రాజకీయంగా సున్నితమైన అంశం. ఈ సమస్యను రాజకీయ పార్టీలు తమ ప్రత్యర్థులపై దాడి చేయడానికి ఉపయోగించడం కొత్తేమీ కాదు. కాంగ్రెస్‌పై వచ్చిన ఈ ఆరోపణలు ఆ పార్టీ జాతీయవాద ఇమేజ్‌ను దెబ్బతీసే ప్రయత్నంగా కనిపిస్తాయి. అటువంటి విమర్శలు సోషల్ మీడియా ద్వారా వేగంగా వ్యాప్తి చెందుతాయి, ముఖ్యంగా యూట్యూబ్ షార్ట్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో, ఇవి యువతను త్వరగా ఆకర్షిస్తాయి. ఈ ఆరోపణలు కాంగ్రెస్‌కు ప్రజల విశ్వాసాన్ని కోల్పోయే అవకాశాన్ని కల్పిస్తాయి, ముఖ్యంగా జాతీయ భద్రత, సమగ్రత వంటి .సోషల్ మీడియా, ముఖ్యంగా యూట్యూబ్ షార్ట్స్, రాజకీయ సందేశాలను వేగంగా వ్యాప్తి చేయడంలో కీలక పాత్ర పోషిస్తోంది. ఈ వీడియోలు తరచుగా సంక్షిప్తంగా, ఆకర్షణీయంగా ఉంటాయి, కానీ వాటిలోని సమాచారం ఎంతవరకు వాస్తవమో పరిశీలించడం కష్టం. ఎక్స్ వంటి ప్లాట్‌ఫారమ్‌లలో చర్చలు ఈ ఆరోపణలను మరింత ఊతం ఇస్తున్నాయి, కానీ అవి తరచుగా ధృవీకరించని సమాచారంపై ఆధారపడతాయి. ఇటువంటి వివాదాలు రాజకీయ ధ్రువీకరణను పెంచుతాయి. ప్రజలలో తప్పుడు అవగాహనలను సృష్టించే అవకాశం ఉంది.ఈ ఆరోపణలు ఎంతవరకు నిజమో తెలుసుకోవడానికి, కాంగ్రెస్ ఉపయోగించిన మ్యాప్‌ల యొక్క అధికారిక ఆధారాలు, సందర్భాన్ని పరిశీలించాలి. ఒకవేళ తప్పు జరిగి ఉంటే, అది ఉద్దేశపూర్వకమా లేక పొరపాటా అనేది స్పష్టం కావాలి. ఒక ప్రముఖ రాజకీయ పార్టీ భౌగోళిక సరిహద్దుల విషయంలో తప్పు చేసిందనే ఆరోపణ గంభీరమైనది, కానీ దానిని రాజకీయ లాభం కోసం ఉపయోగించడం కూడా సాధారణం. వాస్తవాలు లేకుండా విమర్శలు చేయడం లేదా రక్షణ చేయడం రెండూ సమస్యాత్మకం.


# ఇరాన్‌పై ఇజ్రాయెల్ దాడులు.. కొనసాగుతున్న యుద్ధం?

**జెరూసలేం:** పశ్చిమాశియాలో యుద్ధం పున:ప్రారంభమైనట్లు తెలుస్తోంది. కాల్పుల విరమణ ఒప్పందానికి ఇరాన్ తూట్లు పొడిచింది. ఇజ్రాయెల్‌పై దాడులకు తెగబడింది. దీంతో ఇజ్రాయెల్ కాల్పుల్ని తిప్పికొట్టింది. ఇరాన్‌పై ప్రతిదాడులకు దిగింది. దీంతో గంటల వ్యవధిలో ఇరు దేశాల మధ్య యుద్ధం పున:ప్రారంభమైనట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో ఇరాన్‌కు ఇజ్రాయెల్ వార్నింగ్ ఇచ్చింది. కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించి ఇరాన్ దాడులకు దిగిందని హెచ్చరించింది. దాడులు ఇలాగే కొనసాగితే కోలుకోలేని నష్టాన్ని చవిచూడాల్సి వస్తుందని స్పష్టం చేసింది. అయితే, ఇజ్రాయెల్ వార్నింగ్ ఇరాన్ స్పందించింది. ఇరు దేశాల మధ్య జరిగిన కాల్పుల విమరణ ఒప్పందం జరిగిన తరువాత తాము ఎలాంటి కాల్పులు జరపలేదని . అయినప్పటికీ ఇరుదేశాల మధ్య కాల్పుల మోత మోగుతూనే ఉంది. 12 రోజులుగా కొనసాగుతున్న ఇరాన్-ఇజ్రాయెల్ యుద్ధానికి అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ముగింపు పలికారు. ఇరు దేశాలు తన మధ్యవర్తిత్వం వల్ల యుద్ధం ఆగిపోయింది.ఇజ్రాయెల్, ఇరాన్‌లు కాల్పుల విరమణ ఒప్పందానికి అంగీకరించాయని తన ట్రూత్ సోషల్ వేదికగా పోస్టు పెట్టారు. దీంతో పశ్చిమాశియాలో కొనసాగుతున్న యుద్ధానికి ముగిసినట్లే అని అందరూ అనుకున్నారు. కానీ అనూహ్యంగా ఇరాన్ ఇజ్రాయెల్‌పై భీకరదాడి చేసింది. ఇజ్రాయెల్ సైతం అదే తరహాలో ఇరాన్ దాడుల్ని ప్రతిఘటించింది. ఇరాన్ దాడుల్ని ఇ్రాయెల్ భూభాగంలోకి క్షిపణులను ప్రయోగించిన తర్వాత ఇరాన్ కాల్పుల విరమణను ఉల్లంఘించిందని ఇజ్రాయెల్ రక్షణ దళాలు (ఐడీఎఫ్)మంగళవారం ఆరోపించాయి.



అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ జోక్యంతో ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య పూర్తి కాల్పుల విరమణ అని ప్రకటించిన కొన్ని గంటల తర్వాత ఈ దాడులు జరిగాయి.

## ఆర్జేడీ జాతీయ అధ్యక్షుడిగా లాలూ ప్రసాద్ యాదవ్ ఏకగ్రీవ ఎన్నిక



బీహార్ మాజీ ముఖ్యమంత్రి, ఆర్జేడీ పార్టీ అధ్యక్షుడు లాలూ ప్రసాద్ యాదవ్ మరోసారి పార్టీ జాతీయ అధ్యక్షుడిగా ఎన్నికయ్యారు. ఆయన ఈ పదవికి వరుసగా 13వ సారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ విషయాన్ని పార్టీ అధికారికంగా ప్రకటించింది. ఈ ఏడాది చివర్లో బీహార్ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న తరుణంలో లాలూ ప్రసాద్ పునఃనియామకం ప్రాధాన్యత సంతరించుకుంది. లాలూ ప్రసాద్ యాదవ్ బుధవారం తన 78వ పుట్టిన రోజును ఘనంగా జరుపుకున్న విషయం తెలిసిందే. పాట్నాలోని నివాసంలో 78 కిలోల భారీ లడ్డూ కేక్‌ను పొడవైన కత్తితో కట్ చేశారు. ఆయన అనుచరులు, పార్టీ నేతలు ఈ సందర్భంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ‘లాలూ యాదవ్ జిందాబాద్’ అని నినాదాలు చేశారు. ఈ వయసులో ఆయన మరోసారి పార్టీ పగ్గాలు చేపట్టడం విశేషం.

## రైల్వే టికెట్ ఛార్జీల పెంపు.. జులై 1 నుంచి అమల్లోకి!




**ఇంటర్నెట్ డెస్క్:** ట్రైన్ టికెట్ ధరలు స్వల్పంగా పెరగనున్నాయి. జులై 1 నుంచి పెరిగిన ధరలు అమల్లోకి రానున్నాయి. నాన్ ఏసీ మెయిల్/ ఎక్స్‌ప్రెస్ ట్రైన్ టికెట్ ధర కిలోమీటర్‌కు 1 పైసా, ఏసీ తరగతి టికెట్ ధర కిలోమీటరుకు 2 పైసలు చొప్పున పెరగనున్నాయి. రైల్వే వర్గాలను ఉటంకిస్తూ పలు ఆంగ్లమీడియా వెబ్‌సైట్లలో వార్తలు వస్తున్నాయి. దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. చాలా ఏళ్ల తర్వాత రైల్వే టికెట్ ధరలు సవరిస్తుండడం గమనార్హం. సబర్బన్ టికెట్ ధరలు, 500 కిలోమీటర్ల వరకు సెకండ్ క్లాస్ ప్రయాణానికి ఈ పెంపు వర్తించదు. 500 కిలోమీటర్లు దాటితే కిలోమీటరుకు ఒక పైసా చొప్పున చెల్లించాల్సి ఉంటుంది. తత్కాల్ టికెట్‌కు సంబంధించి రైల్వే శాఖ ఇటీవలే కీలక నిర్ణయం తీసుకున్న సంగతి తెలిసిందే. ఆధార్ అథంటికేషన్ ఉన్న వారికి తత్కాల్ టికెట్లు బుక్ చేసుకునే వెసులుబాటు కల్పించింది. జులై 1 నుంచి ఈ మార్పు అమల్లోకి రానుంది. అదే రోజు నుంచి టికెట్ ధరల పెంపు కూడా అమల్లోకి రానున్నట్లు రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. నెలవారీ సీజన్ టికెట్ ధరల్లోనూ ఎలాంటి మార్పూ ఉండబోదని సంబంధిత వర్గాలు తెలిపాయి.

## ట్రంప్ సహనం కోల్పోయిన వేళ.. అంత మాట అనేశారేంటి?



**వాషింగ్టన్:** ఇజ్రాయెల్-ఇరాన్‌లపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ అంత ఎత్తున లేచారు. తన మధ్యవర్తిత్వంలో కాల్పుల విరమణ అని ఇరు దేశాలు ప్రకటించిన కాసేపటికే మళ్లీ క్షిపణులతో యుద్ధానికి దిగడంపై ట్రంప్ తీవ్ర అభ్యంతర వ్యక్తం చేశారు. ‘నాకు చెప్పిందేమిటి?.. మీరు చేస్తున్నదేంటి? అని ట్రంప్ మండిపడ్డారు. ఈ మేరకు మీడియాతో మాట్లాడిన ట్రంప్.. సహనాన్ని కోల్పోయి అభ్యంతరకర పదజాలాన్ని కూడా వాడారు. ఇక వారి ఇష్టం.. వారికిష్టమొచ్చింది చేస్కుంటారు అంటూ ట్రంప్ మీడియా సాక్షిగా అసహనం ప్రదర్శించారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి సోషల్ః మీడియాలో వైరల్‌గా మారింది. అయితే ఆటు తర్వాత ఇరు దేశాల కాల్పుల విరమణ ఒప్పందానికి వచ్చినట్లు తెలిపారు. ఇక ఒకరిపై ఒకరు కత్తులు దూసుకోరంటూ ట్రంప్ పేర్కొన్నారు. ఇజ్రాయిల్ యుద్ధ విమానాలు తిరిగి సొంత గడ్డపైకి వచ్చేస్తాయని, అదే సమయంలో ఇరాన్ కూడా ఒక మెట్టు దిగిందన్నారు. ఇక తక్షణమే ఇరుదేశాల మధ్య కాల్పుల విరమణ అమల్లోకి వస్తుందని ట్రంప్ తెలిపారు.

## ఇక త్రివిధ దళాధిపతికి కీలక అధికారాలు...

దేశ రక్షణ వ్యవస్థలో కీలకమైన సంస్కరణలకు కేంద్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. త్రివిధ దళాల (ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్) మధ్య మరింత సమన్వయం, సమైక్యత సాధించే దిశగా రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ఒక ముఖ్యమైన నిర్ణయం తీసుకున్నారు. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ (సీడీఎస్) జనరల్ అనిల్ చౌహాన్‌కు మూడు సేవలకూ కలిపి ఉమ్మడి ఆదేశాలు, సూచనలు జారీ చేసే అధికారాన్ని అప్పగించారు. ఈ మేరకు మంగళవారం ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇంతకుముందు, రెండు లేదా అంతకంటే ఎక్కువ సేవలకు సంబంధించిన సూచనలు లేదా ఆదేశాలను ప్రతి సర్వీసు విభాగం విడివిడిగా జారీ చేసే పద్ధతి ఉండేది. తాజా నిర్ణయంతో ఈ పాత విధానానికి తెరపడినట్లయింది. సాయుధ దళాలలో ఆధునికీకరణ, పరివర్తన తీసుకురావాలన్న ప్రభుత్వ ప్రయత్నాల్లో భాగంగా ఈ చర్య తీసుకున్నట్లు రక్షణ మంత్రిత్వ శాఖ ఒక ప్రకటనలో తెలిపింది. “ఉమ్మడి సూచనలు, ఉమ్మడి ఆదేశాల ఆమోదం, ప్రకటన, నంబరింగ్” అనే అంశంపై మొట్టమొదటి ఉమ్మడి ఉత్తర్వును మంగళవారం విడుదల చేసినట్లు మంత్రిత్వ శాఖ పేర్కొంది. ఈ కొత్త విధానం ద్వారా కార్యకలాపాల సరళీకరణ, అనవసరమైన అంశాల తొలగింపు, సేవల మధ్య సహకారం పెంపొందించడం వంటివి సాధ్యమవుతాయని ఆ ఉత్తర్వు స్పష్టం చేసింది. చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్‌కు ఈ అధికారాలను కట్టబెట్టడం సాయుధ దళాల ఆధునికీకరణ, పరివర్తన దిశగా ఒక పెద్ద ముందడుగు అని రక్షణ మంత్రిత్వ శాఖ అభివర్ణించింది. “రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ మరియు డిపార్ట్‌మెంట్ ఆఫ్ మిలిటరీ అఫైర్స్ కార్యదర్శికి మూడు సర్వీసుల కోసం ఉమ్మడి సూచనలు మరియు ఉమ్మడి ఆదేశాలు జారీ చేయడానికి అధికారం ఇచ్చారు. ఇది సాయుధ దళాల ఆధునికీకరణ, పరివర్తన దిశగా ఒక కీలకమైన పరిణామం” అని మంత్రిత్వ శాఖ తెలిపింది. ఈ చొరవ మూడు సేవలలో పారదర్శకత, సమన్వయం, పరిపాలనా

# నిరుద్యోగ భృతి హామీ ఎక్కడ?

**తాడేపల్లి:** చంద్రబాబు కూటమి ప్రభుత్వం నిరుద్యోగ భృతి ఇవ్వకుండా చేసిన మోసంపై వైఎస్సార్‌సీపీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా యువతీ, యువకులు చేపట్టిన 'యువత పోరు' సక్సెస్ కావడంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. 'యువత పోరు' పేరిట రోడ్డెక్కి తమ నిరసన కార్యక్రమాన్ని ప్రభుత్వం కళ్లు తెరిచేలా బ్రహ్మాండంగా విజయవంతం కావడంలో సహకరించిన వారందరికీ అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ నిరసన కార్యక్రమంలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై నిన్న(సోమవారం) నరసరావుపేటలో పోలీసుల లాఠీఛార్జిని తీవ్రంగా ఖండిస్తున్నాను' అని వైఎస్ జగన్ ట్వీట్ చేశారు. ఈ మేరకు కూటమి ప్రభుత్వానికి పలు ప్రశ్నలు సంధించారు వైఎస్ జగన్.



**లెక్కలు వేసి మరీ బాండ్లు ఇచ్చారు కదా.. ఇప్పుడేమైంది?**

'నిరుద్యోగ భృతి ఇస్తామని మేనిఫెస్టోలో చెప్పడమే కాకుండా ప్రతి ఇంటికీ వెళ్లి వివిధ రకాలుగా బాండ్లు పంచారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులు, యువకులు ఉన్నారో అంతమందికీ నిరుద్యోగ భృతి కింద నెలకు రూ.3వేల చొప్పున ఇంత వస్తుందని లెక్కలు వేసి మరీ, బాండ్లు ఇచ్చారు. చంద్రబాబుగారు అధికారంలోకి రాగానే ఆ మేరకు జూన్ - 2024 నుంచి వారి వారి ఖాతాల్లో జమ అవుతుందని, ప్రజలకు బాండ్లు రాసిమరీ ఇచ్చారు. టీడీపీ అధికార గెజిట్ ఈనాడు దినపత్రికలో రాష్ట్రంలో ఉపాధికోసం, ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్నవారు కోటిన్నరపైనే ఉన్నారని రాస్తే, మీ మేనిఫెస్టో, మీరు ఇంటింటికీ పంచిన బాండ్ల ప్రకారం నెలకు రూ.3వేల చొప్పున ఈ ఏడాది కాలంలో మీరు ఎంతమందికి నిరుద్యోగ భృతి ఇచ్చారు? ఒక్కరికీ ఇవ్వకపోగా, ఈ ఏడాది మళ్లీ ఎగరగొట్టే మోసానికి దిగారు.

**ఫీజు రీయింబర్స్‌మెంట్ మాట ఏమైంది?**

మరోవంక 2024 జనవరి-మార్చి త్రైమాసికానికి సంబంధించి విద్యాదీవెన కింద ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను అదే సంవత్సరం 2024లో చెల్లింపులు చేయాలి. ఎన్నికల కారణంగా అది నిలిచిపోయింది. అప్పటినుంచి ఈ జూన్-2025వరకూ 6 త్రైమాసికాలుగా మొత్తంగా రూ.4,200 కోట్లు పెండింగ్. ఇందులో ఇచ్చింది కేవలం రూ.750 కోట్లు. వసతి దీవెన కింద ఏప్రిల్-2024న చెల్లించాల్సిన ఒక విడత, ఈ ఏడాది ఏప్రిల్-2025 లో చెల్లించాల్సిన మరో విడత కలిపి రూ.2,200కోట్లు పెండింగ్. మొత్తంగా రూ.6,400 కోట్లకు గానూ ఇచ్చింది కేవలం రూ.750 కోట్లు. మీరు ఇవ్వకపోవడంతో ఇవాళ విద్యార్థులు చదువులు మానుకుని, పనులకు పోవాల్సిన పరిస్థితులు వచ్చాయి.

**ఇకనైనా తప్పులు సరిదిద్దుకోండి..**

చంద్రబాబుగారూ మీరు చేయాల్సింది చేయకుండా, ఎగరగొట్టినందుకు ప్రశ్నిస్తే నిర్దాక్షిణ్యంగా ఉక్కుపాదంతో అణగదొక్కే ప్రయత్నంచేస్తున్నారు. వీళ్లంతా చేసిన తప్పేమిటి? కేవలం కలెక్టర్‌ను కలిసి డిమాండ్ పత్రం ఇవ్వాలనుకోవడం తప్పా? మీరు ఇస్తామన్న వాటికోసం కూడా డిమాండ్ చేయడం తప్పా? మీ రెడ్‌బుక్ రాజ్యాంగ పాలనకు నిన్న నరసరావుపేటలో జరిగిన ఘటన నిదర్శనం కాదా? రోజురోజుకూ మీ అబద్ధాలు, మీ మోసాలు, మీ దౌర్జన్యాలు, మీరు చేస్తున్న పాపాలు పండే రోజు దగ్గర్లోనే ఉంది. ఇప్పటికైనా తప్పులు సరిదిద్దుకోండి' అని వైఎస్ జగన్ హెచ్చరించారు.

# మూలపాడు వద్ద అమరావతి గేట్ వే

**విజయవాడ :** ఇప్పటి వరకు ఎన్నో గేట్ వేలు చూసి ఉంటారు. కానీ ఇక్కడ నిర్మిస్తున్న గేట్ వే గురించి తెలుసుకుంటే, ఔరా అనేస్తారు. అందుకు వేదికగా మారింది ఏపీ రాజధాని అమరావతి. ఇప్పటికే ఎన్నో రికార్డులను దక్కించుకున్న అమరావతి అమ్ముల పొదిలో మరో రికార్డు చేరువ కానుంది. ఇంతకు ఆ రికార్డు ఏమిటి? అసలు గేట్ వే వింతలు విశేషాలు ఏమిటో తెలుసుకుందాం. అమరావతి ఇది కేవలం ఒక పేరు కాదు. ఇది ఆంధ్రప్రదేశ్ ప్రజల కలల రాజధాని. కొన్ని సంవత్సరాలుగా సాగుతున్న మౌన చలనాలకి ఇప్పుడు కొత్త ఊపొస్తుందనిపిస్తోంది. మళ్లీ ఓ దిశగా అమరావతి వైపు అధికారులు, ఇంజినీర్లు కదులుతున్నట్టుంది. అయితే ఈసారి దృష్టి కేంద్రంలో ఉన్నది ఒక ప్రత్యేక ప్రాంతం. అక్కడే రాజధానికి ప్రధాన ద్వారం ఏర్పడబోతోందన్న వార్తలు అధికార వర్గాల్లో హల్‌చల్ సృష్టిస్తున్నాయి. ఈ బ్రిడ్జి ఎక్కడా.. చూసి ఉండరేమో! ఇప్పటికే విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారి వెంబడి మూలపాడు వద్ద ఒక ప్రతిష్ఠాత్మకమైన బ్రిడ్జి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ బ్రిడ్జి కేవలం ఓ ట్రాన్స్‌పోర్ట్ కనెక్టివిటీ గానే కాకుండా, అమరావతి నగరానికి ఒక గుర్తింపు చిహ్నంగా మారే అవకాశం ఉన్నదని అధికారులు భావిస్తున్నారు. అందుకే, మూలపాడు ప్రాంతాన్ని అమరావతికి ప్రధాన ప్రవేశ ద్వారంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో భూకణాలను పరీక్షించేందుకు అక్కడ మట్టి నమూనాల పరీక్షలు ఇప్పటికే ప్రారంభమయ్యాయి. ఈ భూసామర్థ్య పరీక్షలు విజయవాడ ? హైదరాబాద్ జాతీయ రహదారి పై అధికారికంగా ప్రారంభమయ్యాయి. ఇది కేవలం ఒక సాధారణ పరీక్ష ప్రక్రియ కాదు.. ఇది రాజధాని యొక్క భవిష్యత్ ప్రవేశద్వారానికి వేసే మొదటి అడుగు అని చెప్పవచ్చు. మూలపాడు ప్రాంతం రాజధానికి దగ్గరగా ఉండడమే కాకుండా, రవాణా దృష్టికోణంలోనూ అత్యంత ప్రాముఖ్యత కలిగి ఉంది. అందువల్లే అధికార యంత్రాంగం ఈ ప్రాంతాన్ని పరిశీలిస్తూ, అక్కడే ఐకానిక్ బ్రిడ్జితో కూడిన గేట్‌వే అభివృద్ధికి పునాదులు వేస్తోంది. ఈ ప్రాజెక్ట్‌కు ప్రభుత్వ స్థాయిలో ఆమోదం లభిస్తే, మూలపాడు ప్రాంతం అమరావతి నగరానికి ప్రధాన ఎంట్రీ పాయింట్‌గా మారనుంది. దీంతో ఆ ప్రాంత అభివృద్ధి వేగంగా పెరిగే అవకాశముంది. ఒకవేళ మూలపాడు ద్వారా రాజధాని అభివృద్ధికి తొలి అడుగు పడితే,



అక్కడి స్థానికులకు, వ్యాపారికులకు, రవాణా రంగానికి ఎంతో లాభం చేకూరుతుంది. అంతేగాకుండా, విమానాశ్రయాల నుంచి వచ్చే ప్రయాణికులు, ఇతర రాష్ట్రాల నుండి వచ్చే ప్రముఖులకూ ఇదే ప్రధాన మార్గంగా నిలవనుంది! ఇకపోతే, మూలపాడు బ్రిడ్జి ప్రాజెక్టు ప్రత్యేకత ఏంటంటే, ఇది కేవలం వాహనాల రాకపోకలకే కాదు, నగర ముఖచిత్రాన్ని ప్రతిబింబించేలా ఒక ఐకానిక్ ఆర్కిటెక్చర్‌గానూ నిర్మించనున్నారు. శిల్పకళ, ఆధునిక నిర్మాణ శైలి కలబోతగా ఇది ఉండనుంది. ఒక నగరాన్ని గుర్తించే ప్రధాన ద్వారం ఎలానీ ఉండాలో దానికి ఇది ఒక ప్రేరణగా నిలవబోతోంది. విదేశీ మోడళ్లను పరిశీలించి, ఉత్తమ డిజైన్‌ను ఎంచుకునేందుకు అధికారులు ఇప్పటికే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు. ఇదొక అద్భుతం.. ఇక మొట్టమొదటగా మూలపాడును ఎంపిక చేయడానికి మరో కారణం.. ఇది విజయవాడకు అత్యంత సమీపంగా ఉంది. విజయవాడ మెట్రో రైలు, రింగ్ రోడ్ల ప్రాజెక్టులతో కలిపి అమరావతికి తీసుకెళ్లే ప్రధాన రహదారిగా దీన్ని అభివృద్ధి చేయవచ్చు. దీంతో పర్యాటక రంగం, వాణిజ్య కార్యకలాపాలు మరియు ఆస్తి విలువలు అన్నీ పెరిగే అవకాశముంది. మూలపాడు పేరే వచ్చే రోజుల్లో హాట్ లొకేషన్‌గా మారిపోవచ్చని అంటున్నారు రియల్ ఎస్టేట్ వర్గాలు కూడా. ఇప్పటికే రాజధాని నిర్మాణం విషయంలో ప్రభుత్వం సరికొత్త చర్యలు చేపడుతుండగా, వాస్తవిక దిశగా ముందడుగులు పడుతున్నాయి. అలా ముందుగా ప్రారంభించబోయే ప్రధాన అడుగు.. గేట్‌వే టు అమరావతి అనేది మూలపాడులో ఉండబోతుందన్న సంకేతాలు ఇప్పుడు అధికార వర్గాల్లో స్పష్టంగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం జరుగుతున్న మట్టినమూనాల పరీక్షలు ఆ ప్రాంత భవిష్యత్తుకు పునాది వేస్తున్నట్లుగా భావించవచ్చు. మొత్తంగా చూస్తే, మూలపాడు ప్రాంతం ఒక సాధారణ గ్రామం నుండి రాజధానికి ముఖద్వారంగా అభివృద్ధి చెందబోతుంది. అక్కడ ప్రారంభించబోయే బ్రిడ్జి కేవలం కాంక్రీటు నిర్మాణం కాదు.. అది అక్షరాలా అమరావతికి తలుపుగా నిలవనుంది. ఇది రాజధాని నగరంలో అధికారిక అభివృద్ధి ప్రారంభమవుతోందని సంకేతమిచ్చే తొలి నిర్మాణం కావడం విశేషం. ఇక అమరావతికి మార్గం ఖరారవుతోంది, కదలిక మొదలైంది

## వైసీపీకి కలిసి రాని కాలం

-మొదటిపేజీ తరువాయి

తీసుకున్నారు. నిర్లక్ష్యంతో చావుకు కారణమని భావించి బీఎన్ఎస్ 106(1)) సెక్షన్ కింద కేసు నమోదు చేశారు పోలీసులు. దర్యాప్తులో దొరికిన ఫుటేజీలు ఆధారంగా కల్పబుల్ హోమిసైడేనని నిర్ధారణకు వచ్చారు అధికారులు. చివరకు ఈ సెక్షన్ జత చేశారు.జగన్ సహా మిగతా నిందితులపై ఈ సెక్షన్ పెట్టారు పోలీసుల. నేరం నిరూపణ అయితే ఈ సెక్షన్ కింద జీవిత ఖైదు విధించే అవకాశముందని కొందరు అడ్వకేట్లు చెబుతున్నమాట. నేర తీవ్రతను బట్టి జైలు శిక్ష, జరిమానా రెండూ విధించేందుకు అవకాశముందని అంటున్నారు. ఈ సెక్షన్ పూర్తిగా నాన్ బెయిల్‌బుల్ సెక్షన్ అని అంటున్నారు. నేరానికి ప్రేరేపించారనే అభియోగంపై బీఎన్ఎస్ 49 సెక్షన్‌ను ఈ కేసులో చేర్చినట్టు తెలుస్తోంది. ఈ కేసుకు సంబంధించి ఫుటేజ్ ఉండడంతో అధినేత జగన్‌కు కష్టాలు తప్పవని అంటున్నారు నేతలు, కేడర్. కేసు వేగంగా దర్యాప్తు న్యాయస్థానం ముందుకు వస్తే జగన్‌కు ఇబ్బందులు తప్పవని అంటున్నారు. మరోవైపు సాక్షి టీవీ డిబేట్‌లో విశ్లేషకుడు కృష్ణంరాజు చేసిన వ్యాఖ్యలపై నిరసన తెలిపారు అమరావతి మహిళలు. ఆయనకు మద్దతుగా మాట్లాడిన వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డిపై కేసు నమోదైంది. 'సాక్షి ఛానల్‌పై కడుపు మంటతో నిరసన వ్యక్తం చేస్తున్నారని చెబుతూనే మీడియా సమావేశంలో వెల్లడించారు. అంతేకాదు అమరావతి మహిళలను పిశాచులు, రాక్షసులు, రెండు కలిసిన సంకరజాతికి చెందినవారుగా వర్ణించారు. ఆ తెగకు చెందినవారిగా కనిపిస్తున్నారని, అలాంటి వారు మాత్రమే చేస్తారని' వ్యాఖ్యానించారు. తమ ఆత్మాభిమానం దెబ్బతినేలా సజ్జల వ్యాఖ్యలు చేశారని భావించింది మాదిగ కార్పొరేషన్. ఆ సంస్థ డైరెక్టర్ కంభంపాటి శిరీష ఫిర్యాదు మేరకు తాడేపల్లి పోలీసులు కేసు నమోదు చేశారు. మహిళలను హేళన చేయడంతోపాటు వారి పుట్టుకను అవమానించేలా వ్యాఖ్యలు చేశారని ఆరోపించారు. సజ్జల రామకృష్ణారెడ్డితోపాటు సాక్షి మీడియాపై చర్యలు తీసుకోవాలని ఆమె తన ఫిర్యాదులో ప్రస్తావించారు. ఒకేరోజు అధినేత, కీలక నేతపై కేసులు నమోదు చేయడాన్ని జీర్ణించుకోలేకపోతోంది కేడర్.

# చంద్రబాబు.. మళ్ళీ అప్పుల కోసం రాజ్యాంగ ఉల్లంఘన చేశారు'

**తాడేపల్లి :** ఏపీఎండీసీ తన ఖనిజ సంపదను మరోసారి తాకట్టుపెట్టిందని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ నేత బుగ్గన రాజేందరనాథ్‌రెడ్డి స్పష్టం చేశారు. ఏపీ ప్రభుత్వం ఈరోజు(మంగళవారం, జూన్ 24వ తేదీ) రూ. 5,500 కోట్లు అప్పు చేయడానికి వెళ్లిందనే విషయానని ఆయన తెలిపారు. ఈ మేరకు చంద్రబాబు ప్రభుత్వంపైపై బుగ్గన ధ్వజమెత్తారు. ' ఆస్తులనుగానీ, మద్యం ఆదాయాన్నిగానీ తాకట్టు పెట్టటం లేదని చంద్రబాబు గతంలో చెప్పారు. కానీ ఇప్పుడు చేస్తున్నదేంటి?, అప్పు చెల్లించకపోతే నేరుగా రాష్ట్ర ఖజానా నుండే తీసుకునేలా అప్పుల వారికి అధికారం కట్టబెట్టారు. అసెంబ్లీ ఆమోదం ఉంటే తప్ప నిధులు డ్రా చేయటానికి వీల్లేదు. కానీ చంద్రబాబు రాజ్యాంగాన్ని ఉల్లంఘించి తప్పుడు పనులు చేస్తున్నారు. ఈ వ్యవహారం కోర్టులో ఉన్నా మళ్ళీ అప్పుల కోసం రాజ్యాంగ ఉల్లంఘన చేశారు. లక్షా 91 వేల కోట్ల విలువైన 436 గనులను యథేచ్ఛగా తాకట్టు పెట్టేశారు. ప్రయివేటు పార్టీకి వెసులుబాటు కల్పించడం దారుణం. మా హయాంలో అప్పు చేస్తే రాష్ట్రం శ్రీలంక, వెనుజుల అవుతోందంటూ విష ప్రచారం చేశారు. మా హయాంలో 13% అప్పులు చేస్తే చంద్రబాబు హయాంలో 27% అప్పులు చేస్తున్నారు. మరి అప్పుడు మాట్లాడిన వారంతా ఇప్పుడు ఏమయ్యారు?, చేసిన అప్పులన్నీ ఏమవుతున్నాయి?, పోలవరం నిర్మాణానికి వచ్చిన రూ. 5,052 కోట్లు ఏం చేశారు?, పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి వైఎస్ఆర్, వైఎస్ జగన్ ఎంతో కృషి చేశారు.




పర్యావరణ అనుమతులు సహా అనేక క్లియరెన్సులు వారే తెచ్చారు. కానీ చంద్రబాబు మాత్రం తన ఖాతాలో వేసుకోవడానికి ప్రయత్నిస్తున్నారు. రాజకీయాలలో రివేంజులు కాదు, రియలైజేషన్ ఉండాలి. అంతేకానీ ప్రతిరోజూ అక్రమ కేసులు పెట్టుకుంటూ వెళ్లటం సరికాదు. రాజ్యాంగాన్ని ఉల్లంఘించి చంద్రబాబు అప్పులు చేస్తుంటే పవన్ కళ్యాణ్ ఎందుకు ప్రశ్నించటం లేదు?, రాజధాని నిర్మాణానికి అప్పట్లో శివరామకృష్ణన్ కమిటీని వేశారు. రాష్ట్రమంతటా తిరిగి అభిప్రాయాల సేకరణ చేశారు. కానీ ఆయన రిపోర్టును పక్కనపెట్టి 1500 ఎకరాల్లో రాజధాని కడతామని చంద్రబాబు చెప్పారు. ఆ తర్వాత 35 వేల ఎకరాలను సేకరించారు. అసలు రాజధాని కట్టాలనుకుంటున్నారా? నగరాన్ని నిర్మించాలనుకుంటున్నారా?, పచ్చని పొలాలను పాడు చేస్తున్నారు' అని బుగ్గన మండిపడ్డారు.

## గుంటూరు వెస్ట్ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్తగా అంబటి రాంబాబు

వైసీపీలో కీలక నియామకం జరిగింది. వైసీపీ అధినేత జగన్ పార్టీ సీనియర్ నేత అంబటి రాంబాబును గుంటూరు పశ్చిమ అసెంబ్లీ నియోజకవర్గానికి పార్టీ సమన్వయకర్త (కోఆర్డినేటర్)గా నియమించారు. ఈ మేరకు వైసీపీ కేంద్ర కార్యాలయం నుంచి ఓ ప్రకటన వెలువడింది. అంబటి రాంబాబు గతంలో నీటిపారుదల శాఖ మంత్రిగా వ్యవహరించారు. 2019 ఎన్నికల్లో సత్తెనపల్లి నియోజకవర్గం నుంచి గెలిచిన ఆయన, 2024 ఎన్నికల్లో పరాజయం పాలయ్యారు. అంబటి రాంబాబు మొదటి నుంచి పార్టీకి బలమైన గొంతుకగా ఉన్నారు. కాగా, ఇటీవల జగన్ పల్నాడు జిల్లా రెంటపాళ్ల పర్యటనలో నిషేధాజ్ఞలు ఉల్లంఘించారన్న వ్యవహారంలో అంబటి రాంబాబుపై కూడా కేసు నమోదు చేశారు.

## పవన్ కల్యాణ్ పోటీ చేయడం కాదు.. ప్రచారమే అక్కడ స్టాలిన్ పాలనకు ముగింపు పలుకుతుంది!

-మొదటిపేజీ తరువాయి

ఉందని అన్నారు. పవన్ కల్యాణ్ పోటీ చేసినా, చేయకపోయినా 2026లో కొళత్తూరు, బీజేపీ నేతృత్వంలోని జాతీయ ప్రజాస్వామ్య కూటమి (ఎన్డీయే) డీఎంకేను ఓడించే మొదటి నియోజకవర్గం అవుతుందని ప్రసాద్ ధీమా వ్యక్తం చేశారు. ఈసారి కొళత్తూరులో ఒక సాధారణ బీజేపీ కార్యకర్త కూడా ముఖ్యమంత్రిని ఓడించగలరని, బీజేపీ ఇటీవలి ఎన్నికల పనితీరే ఇందుకు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు నైనార్ నాగేంద్రన్ నాయకత్వంలో, కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యూహాత్మక సమన్వయంతో 2026 ఎన్నికలకు ఎన్డీయే తీవ్రంగా సన్నద్ధమవుతోందని, కొళత్తూరును బీజేపీ ఎన్నికల పురోగతికి కీలక లక్ష్యంగా గుర్తించామని ప్రసాద్ తెలిపారు.

**పవన్ కల్యాణ్ చెన్నైలో పెరిగారు**

మదురైలో ఇటీవల ముగిసిన మురుగన్ భక్తార్గళ్ మానాడుపై డీఎంకే చేసిన విమర్శలను కూడా ప్రసాద్ తిప్పికొట్టారు. ఆ సభలో పవన్ కల్యాణ్ చేసిన ప్రసంగంలోని ప్రశ్నలకు నేరుగా సమాధానం చెప్పకుండా, డీఎంకే ఆయనను ఎగతాళి చేస్తూ, బీజేపీని లక్ష్యంగా చేసుకుని దృష్టి మళ్లించే ప్రయత్నం చేస్తోందని ఆరోపించారు. ఇలాంటి ఎత్తుగడలు డీఎంకే, దాని మిత్రపక్షాలలోని భయాందోళనలను బయటపెడుతున్నాయని అన్నారు. పవన్ కల్యాణ్ తెలుగువాడైనా, చెన్నైలోనే పెరిగారని, తమిళంలో అనర్గళంగా మాట్లాడగలరని, మదురై సభలో ఆయన ఆధ్యాత్మిక సందేశం లక్షలాది మురుగన్ భక్తులను ఆకట్టుకుందని ప్రసాద్ చెప్పారు. డీఎంకే ప్రభుత్వం నిరంతరం హిందూ వ్యతిరేక విధానాలను అవలంబిస్తోందని, ఆలయ నిధుల దుర్వినియోగం, కులం, భాష ఆధారంగా విభజన రాజకీయాలు చేయడం, తరచూ హిందూ మనోభావాలను దెబ్బతీయడం వంటివి చేస్తోందని బీజేపీ ప్రసాద్ విమర్శించారు. ధర్మాదాయ శాఖ ద్వారా డీఎంకే ప్రభుత్వం ఆలయ విరాళాలను దోచుకుంటోందని ఆరోపించిన ప్రసాద్, మదురై సదస్సు అలాంటి చర్యలకు ఆధ్యాత్మిక ప్రతిస్పందన అని అన్నారు. డీఎంకే దుష్ట పాలన అంతం కావాలని ప్రార్థిస్తూ వేలాది మంది భక్తులు కంద షష్ఠి కవచం పఠించడానికి మురుగన్ సమ్మేళనంలో పాల్గొన్నారని ఆయన తెలిపారు.

## జులై 1 నుంచి ఇంటింటికీ వెళ్లాలి..

-మొదటిపేజీ తరువాయి

మండలితో చర్చించారు. పలు అంశాలపై చర్చించిన తర్వాత మంత్రివర్గం ఆమోదం తెలపింది. మున్సిపల్ శాఖ ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రాజధాని రెండో విడత భూసేకరణను ఆమోదించింది. రాజధానిలో మరో 44వేల ఎకరాల సేకరణకు మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది. స్వర్ణాంధ్ర ౖ4పై త్వరలో కమిటీలు ఏర్పాటు చేయడానికి ఓకే చెప్పింది. టెన్నిస్ ప్లేయర్ సాకేత్‌కు గ్రూప్%-%1 ఉద్యోగం ఇవ్వాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. పోలవరం బనకచర్లపై తెలంగాణ నేతలు అందరూ మాట్లాడుతున్నారని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలిపారు. తెలంగాణలో అనుమతి లేని ప్రాజెక్ట్‌లు.. తెలంగాణ వాళ్లు అనుమతి లేని ప్రాజెక్ట్‌లను కూడా కడుతున్నారని సీఎం చంద్రబాబు గుర్తుచేశారు. ఇంకా చాలా ప్రాజెక్ట్‌లను వాళ్లు కడుతున్నారని తెలిపారు. తెలంగాణ వాడుకోగా మిగిలిన నీళ్లను మాత్రమే కదా ఏపీ వాడుకునేదని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. తెలంగాణ నేతలు బనకచర్లపై రాజకీయం చేస్తున్నారని విమర్శించారు. వరద జలాలను మనం వాడుకుంటామని.. ఈ విషయాన్ని ప్రజలకు అర్థమయ్యే రీతిలో కూటమి నేతలు చెప్పాలని ఆదేశించారు. పోలవరం %-% బనకచర్ల ప్రాజెక్ట్‌పై మనం దశల వారిగా ముందుకు వెళ్తామని సూచించారు. ఆ తర్వాత కేంద్రప్రభుత్వం ఏం చెబుతుందో దాని ఆధారంగా మనం నిర్ణయం తీసుకుందామని వివరించారు. ఈ ప్రాజెక్ట్‌లు ఎప్పుడూ శంకుస్థాపన చేస్తామనేది త్వరగా నిర్ణయించాలని మంత్రి లోకేష్ అన్నారు. రెవెన్యూ సమస్యలను ఏడాదిలోపు పరిష్కరించాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. ఎక్కువగా రెవెన్యూ సంబంధిత సమస్యలు వస్తున్నాయని చెప్పుకొచ్చారు. అన్నక్యాంటీన్లను ప్రతి నియోజకవర్గ కేంద్రంలో ఏర్పాటు చేయాలని నిర్దేశించారు. అన్న క్యాంటీన్లను మానిటర్ చేయడానికి, ఎవరైనా విరాళాలు ఇస్తే తీసుకోవడానికి ఒక కమిటీని వేయాలని చంద్రబాబు సూచించారు. అనకాపల్లిలో ఆర్సెల్ మిట్టల్ స్టీల్‌కు సెప్టెంబర్‌లో శంకుస్థాపన చేసే విధంగా చూడాలని సీఎం చంద్రబాబు ఆదేశించారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తున్నామని చెప్పుకొచ్చారు. జాతీయ స్థాయిలో కొన్ని పంటలకు డిమాండ్ లేకపోవడంతో మనం మార్కెట్‌లోనే కొంటున్నామని స్పష్టం చేశారు. పొగాకుకు మార్కెట్‌లో ధర తక్కువగా ఉండటంతో రూ. 250 కోట్లు

కేటాయించామని అన్నారు. పొగాకును మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకు, మామిడి, కోకో పంటల రైతులను ఆదుకుంటున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు. తేమ శాతం ఎక్కువ ఉందనే కారణంతో పొగాకుకు మార్కెట్‌లో డిమాండ్ తక్కువ ఉన్నా మనం చొరవ తీసుకుని రైతులను ఆదుకుంటున్నామని అన్నారు. చేసిన మంచిని చెప్పుకోవటంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఎందుకు విఫలమవుతున్నారని ప్రశ్నించారు. రైతుల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధిని వివరిస్తూనే ప్రత్యామ్నాయ పంటల వైపు రైతును ప్రోత్సహించాలని సూచించారు. డిమాండ్‌కు తగ్గట్లుగా వాణిజ్య పంటలు వేసేలా రైతులను చైతన్య పరచాలని అన్నారు. ధరల స్థిరీకరణ నిధి ద్వారా పొగాకును ఇంత పెద్దమొత్తంలో కొనుగోలు చేయటం దేశ చరిత్రలో ఇదే ప్రథమమని ముఖ్యమంత్రి చంద్రబాబు ఉద్ఘాటించారు. అమరావతిలో వివిధ కార్యక్రమాల నిర్వహణకు ప్రభుత్వ పరంగా కన్వెన్షన్ కేంద్రం ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో 6497 మినీ అంగన్‌వాడీ కేంద్రాలను అంగన్‌వాడీ కేంద్రాలుగా అప్‌గ్రేడ్ చేస్తామని అన్నారు. టెంపుల్ టూరిజంతో పాటు ఏపీలో పర్యాటక అభివద్ధిపై ప్రత్యేక దష్టి సారించాలని సూచించారు. సీఆర్డీఏ పరిధిలో కొత్తగా తీసుకునే భూముల్లో ప్రభుత్వానికి సంబంధించి... 2019కు ముందు ఆరేళ్ల అనుభవ దారు ఎవరు ఉంటారో వారికే నష్టపరిహారం ఇవ్వాలని సీఎం చంద్రబాబు సూచించారు. జిల్లా స్థాయిలో ఏడాది పాలనపై జిల్లా ఇన్‌చార్జి మంత్రి సమావేశం పెట్టాలని కోరారు. నియోజకవర్గ స్థాయిలో ఎమ్మెల్యేలు ఏడాది పాలనపై సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జులై 1వ తేదీ నుంచి ఏడాది పాలనపై ఎమ్మెల్యేలు ఇంటింటికీ తిరిగి వివరించాలని నిర్దేశించారు సీఎం చంద్రబాబు. కూటమిలోని అన్ని పార్టీల నేతలను కలుపుకొని ముందుకు వెళ్లాలని కోరారు. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా వాళ్లు రాజధానిలో లా యూనివర్సిటీ ఏర్పాటు చేయడానికి సంబంధిత భూమి వాళ్లకు లీజ్‌కు ఇవ్వాలని మంత్రి మండలి నిర్ణయం తీసుకుంది.

## ఉద్యోగుల పక్షపాతి సీఎం చంద్రబాబు

-మొదటిపేజీ తరువాయి

ఉద్యోగుల సమస్యలతో పాటు గురుకులాలు, బీసీ కార్పొరేషన్లలో ఉద్యోగుల సమస్యలను మంత్రి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడుతూ, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి పెద్దపీట వేస్తున్నారన్నారు. గత ప్రభుత్వం ఉద్యోగులను ఎంతో వేదనకు గురి చేసిందన్నారు. హక్కులు గళమెత్తిన ఉద్యోగులపై కేసులు బనాయించి, వేధింపులకు, బెదిరింపులకు గురిచేసిందన్నారు. చివరికి జీతాలు సైతం సరిగ్గా ఇచ్చిన పాపాన పోలేదన్నారు. ఉద్యోగులు దాచుకున్న సొమ్మును సైతం దారిమళ్లించిందన్నారు. రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగులు కీలకమని గుర్తించిన సీఎం చంద్రబాబునాయుడు... కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఒకటో తేదీనే జీతాలు, పెన్షన్లు ఇస్తున్నారన్నారు. ఉపాధ్యాయులు, ఉద్యోగుల బదిలీలు పారదర్శకంగా నిర్వహించామన్నారు.

# నిరుద్యోగ అభివృద్ధి సాధనకై ఉద్య మీద్ధం పత్తికొండ ఏఐవైఎఫ్

**ప్రజా జ్యోతి పత్తికొండ** పత్తికొండ సిపిఐ చదువుల రామయ్య భవన నందు ఏఐవైఎఫ్ కరపత్రాలను విడుదల చేయడం జరిగింది ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు హనుమేష్ మండల కార్యదర్శి అల్తాఫ్ మాట్లాడుతూ మన రాష్ట్రంలో అధికారంలో రాకముందు ప్రచారంలో భాగంగా చంద్రబాబునాయుడు గారు నిరుద్యోగ భృతి కింద ప్రతి నిరుద్యోగ యువతకు నెలకు 3000 చొప్పున నిరుద్యోగ భృ ద్ది చెల్లిస్తామని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు నిరుద్యోగ యువతకు ఎన్నికల ముందు హామీ ఇచ్చి అధికారం చేజెక్కించుకున్నారు తీరా అధికారంలోకి వచ్చి ఏడాదికి వస్తున్న నిరుద్యోగ భృతి ఊసే ఎత్తని పరిస్థితి ఉంది ఉద్యోగాలు ఎప్పుడు వస్తాయని చేయగలుగుతా ఎదురుచూస్తున్న నిరుద్యోగులను నట్టేట ముంచేశారు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా 2025 ఫిబ్రవరి నెలలో గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగులు ద్వారా నిర్వహించిన స్కేల్ సెన్సెక్స్ సర్వే 26 జిల్లాల్లో 2.65 కోట్ల మంది దగ్గర వివరాలు సేకరించగా ఉపాధి లేని వారి సంఖ్య కోటిన్నర పైనే ఉందని రాష్ట్రంలో 18 నుండి యావ సంవత్సరం మధ్య వయస్సు వారిలో ఉపాధి లేనివారు ఒక కోటి 56 లక్షల మంది ఉన్నారని ప్రభుత్వ గణాంకాలు తెలియజేస్తున్నాయి అలాగే ఆంధ్ర రాష్ట్రాన్ని నిరుద్యోగ రాష్ట్రంగా మార్చకముందే రాష్ట్రం నిరుద్యోగ యువత మేలుకోవాలని ముఖ్యమంత్రి గారు సూపర్




సిక్స్ లో యువతకి ఇచ్చిన హామీలను నెరవేర్చాలి నిరుద్యోగ భృతి నెలకు 3000 ఇవ్వాలి రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలి అమరావతి ఫ్రీ జోన్ గా ప్రకటించి 26 జిల్లాల నిరుద్యోగ యువతి యువకులకు అమరావతిలో ఉద్యోగ అవకాశాలు కల్పించాలి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని వారు తెలియజేస్తూ ఉద్యమాలకు సిద్ధం కావాలని , రాష్ట్ర ప్రభుత్వంపై కోరడానికి సిద్ధం కావాలని ఏఐవైఎఫ్ పిలుపునివ్వడం జరిగింద ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు ఏఐవైఎఫ్ మండల అధ్యక్షులు ఉపేంద్ర పట్టణ కార్యదర్శి విజయ్ సిపిఐ పట్టణ కార్యదర్శి రామంజి తదితరులు పాల్గొన్నారు

# రిటైర్డ్ అయినా స్కూల్ బాగోగులను చూస్తున్న మాజీ హెడ్ మాస్టర్

హర్షం వ్యక్తం చేస్తున్న విద్యార్థుల తల్లిదండ్రులు..

**జూన్ 24, తిరుపతి జిల్లా ప్రతినిధి, (ప్రజాజ్యోతి)** తిరుపతి అర్బన్ 38వ డివిజన్ సింగాలగుంటలో మున్సిపల్ కార్పొరేషన్ ప్రైమరీ స్కూల్ ఉంది. ఈ స్కూల్ చూడడానికి కార్పొరేట్ లెవల్ ఉండడమే కాదు అక్కడ విద్య కూడా ఆ స్థాయిలో చెప్తారంటే అతిశయోక్తి కాదు... ఈ క్రెడిట్ అంతా గతంలో అక్కడ హెడ్మాస్టర్ గా పనిచేసిన దొరసానికి చెందుతుంది. అవును ఆయన ఆ స్కూల్ ను తన సొంత స్కూల్ గా భావించి దాతల సాయంతో కార్పొరేట్ స్థాయికి తీసుకెళ్లారు. విద్యార్థులకు సులభతరంగా విద్యను నేర్పించడానికి వస్తువులను సమకూర్చారు. తాను స్కూల్లో హెడ్మాస్టర్ గా పదవీ విరమణ పొంది రెండేళ్ల అయినప్పటికీ స్కూల్ బాగోగులను ఇప్పటికీ చూసుకుంటున్నారు. ప్రస్తుతం ఆ స్కూల్లో 80 మంది వరకు విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారు. ఆయన సేవలను గుర్తించిన విద్యార్థుల



తల్లిదండ్రులు స్థానిక కార్పొరేటర్ నరేంద్రనాథ్ ఆధ్వర్యంలో ఆయనను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ హేమలత, ఉపాధ్యాయులు రెజీనాబేగం, సుహాసిని, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొందిన గీత గాయకుడికి కోన రఘుపతి ఘన సన్మానం



**బాపట్ల జూన్ 24 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ప్రపంచవ్యాప్తంగా విస్తృత ప్రజాదరణ పొందిన రఘుకుల తిలకా రారా పాట ద్వారా గుర్తింపు పొందిన కర్లపాలెం వాసి కొండల స్వామిని మాజీ డిప్యూటీ స్పీకర్ కోన రఘుపతి గారు మంగళవారం ఆయన నివాసంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రత్యేకంగా ఆ గీతాన్ని పాడించుకుని, గాయకుని ప్రతిభను కొనియాడారు. ఇదే జోష్ కొనసాగించి భవిష్యత్‌లో ఇంకా పెద్ద అవకాశాలు అందిపుచ్చుకోవాలి. సంగీత ప్రపంచంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఇటీవల యూట్యూబ్ ద్వారా ఈ గీత విపరీతంగా వైరల్ కావడంతో, కొండల స్వామికి దేశవ్యాప్తంగా అభిమానులు పెరిగారు. స్థానికంగా అయితే ఆయన ప్రతిభపై పూజ్యభావన కలిగినవారు ఎంతోమంది. ఈ సందర్భంగా పలువురు సంగీతాభిమానులు, కోన రఘుపతి అభిమానులు హాజరై గాయకుడికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కోకి రాఘవరెడ్డి కొక్కిలగడ్డ చెంచయ్య చల్ల రామయ్య జోగి రాజా తదితరులు పాల్గొన్నారు

## ప్రియుడి కోసం తల్లిని చంపిన మైనర్ బాలిక

**హైదరాబాద్ :** హైదరాబాద్ నగరంలోని జీడిమెట్లలో దారుణం జరిగింది. 10వ తరగతి చదువుతున్న బాలిక ప్రియుడితో కలిసి కన్నతల్లిని చంపేసింది.. మానవ సంబంధాలను ప్రశ్నార్థకం చేసిన ఈ ఘటన స్థానికంగా కలకలం రేపింది. ప్రేమ వ్యవహారం తెలిసి తల్లి మందలించిందన్న కోపంతో తన ప్రియుడు, అతని తమ్ముడుతో కలిసి కూతురు కన్నతల్లినే చంపేసింది.. జీడిమెట్లలోని ఎన్‌ఎల్‌బీ నగర్‌లో ఈ దారుణ ఘటన జరిగింది. 10వ తరగతి చదువుతున్న తేజశ్రీకి.. నల్లగొండకు చెందిన పగిల్ల శివ (19) అనే యువకుడితో 8 నెలల క్రితం ఇన్‌స్టాగ్రామ్‌లో పరిచయం ఏర్పడింది. ఆ పరిచయం కాస్తా ప్రేమకు దారి తీసుకుంది. డీజే ప్లేయర్ అయిన శివ ? తేజశ్రీ ఫోన్లు, మెసేజ్‌లతో ప్రేమలో మునిగిపోయారు. అయితే.. వీరిద్దరి ప్రేమ వ్యవహారం తల్లికి తెలిసింది. ఈ వయసులో ఇది సరైన పద్ధతి కాదని? బాగా చదువుకోవాలని కూతురిని మందలించింది. తమ ప్రేమకు అడ్డుగా ఉన్న తల్లిని చంపేయాలని డిసైడ్ అయింది. ఈ విషయాన్ని ప్రియుడు శివకు చెప్పింది. ఇద్దరూ కలిసి హత్యకు స్కెచ్ వేశారు. అందుకు శివ తన తమ్ముడు పగిల్లా యశ్వంత్(18) సహాయం తీసుకున్నాడు. ఈ క్రమంలో శివ, యశ్వంత్ ఇంటికి రాగా.. తేజశ్రీ కలిసి ముగ్గురూ కలిసి ఒంటరిగా ఉన్న తల్లిని కిరాతకంగా చంపేసారు.

# స్వచ్ఛమైన సుందరమైన గ్రామాల వైపు మన ప్రయాణం కొనసాగాలి

**డిపిఓ ప్రభాకరరావు**

**బాపట్ల జూన్ 24 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** స్వచ్ఛమైన మరియు సుందరమైన గ్రామాలను నిర్మించడమే అందరి లక్ష్యమై ఉండాలని బాపట్ల జిల్లా పంచాయతీ అధికారి కె.ఎల్. ప్రభాకరరావు పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కన్వెన్షన్ హాల్‌లో జరిగిన “స్వచ్ఛ సర్వేక్షణ్ గ్రామీణ్ 2025” జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఘన మరియు ద్రవ వ్యర్థాల నిర్వహణపై కేంద్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారించిందని, గ్రామాల్లో అమలు జరుగుతున్న కార్యక్రమాలపై కేంద్ర బృందం క్షేత్రస్థాయిలో పరిశీలన చేయబోతుందని తెలిపారు. ర్యాంకుల కేటాయింపు కూడా జరుగనున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో, అంకిత భావంతో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గ్రామీణ మంచినీటి సరఫరా జిల్లా ఎస్.ఇ. అనంతరాజు మాట్లాడుతూ,




వ్యక్తిగత మరుగుదొడ్ల వినియోగం, ఇంకుడు గుంతల నిర్మాణం, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, బహిరంగ మలవిసర్జన రహిత గ్రామాల దిశగా కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో డి.డి.ఓలు, డిఎల్పీఓలు, ఎంపిడీఓలు, డిప్యూటీ ఎంపిడీఓలు, ఆర్‌డబ్ల్యూఎస్ ఇంజనీర్లు, ఎం.ఆర్.సీలు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమం రైతులకు అవగాహన కల్పించిన వ్యవసాయ శాఖ




**కాకినాడ జూన్ 24 ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్** ప్రత్తిపాడు మండలంలోని ఉత్తరకంచి, లంపకలోవ గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని ఏవో జోకా అమృత నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులతో సమావేశమై ఖరీఫ్ సీజన్ లో విత్తన శుద్ధి, మొదటి దమ్ములో వేయవలసిన ఎరువుల వివరాలను వివరిస్తూ, ప్రయోగాత్మకంగా అవగాహన కల్పించారు. నారు మడిలో పాటించవలసిన యాజమాన్య పద్ధతులు, సేంద్రియ సాగు ప్రాధాన్యం గురించి వివరించారు. రైతులు రసాయన ఆధారిత పద్ధతుల్ని తగ్గించి ప్రకృతి సారంగా సాగు చేసుకోవాలన్న ఆమె సూచనలు రైతుల నుండి స్పందన పొందాయి. ఈ కార్యక్రమంలో సాగర్ చైర్మన్ ఇళ్ల అప్పారావు, లంపకలోవ సర్పంచ్ పంది మణి కుమారి దొరబాబు, కూటమి నాయకులు, పెద్ద సంఖ్యలో రైతులు, వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు

## స్వదేశానికి పెద్ద ఎత్తున ఇండియన్స్

**న్యూఢిల్లీ :** ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య టెన్షన్లు తగ్గలేదు. 11 రోజులుగా జరుగుతున్న యుద్ధంతో అక్కడి జనజీవనం భయానకంగా మారింది. జెరూసలెం లాంటి కొన్ని నగరాలైతే ఏ క్షణం ఏం జరుగుతుందోనని బిక్కుబిక్కుమంటూ బతుకుతున్నారు . ఇటు.. యుద్ధభూమి నుంచి భారత పౌరులను స్వదేశానికి తరలించే ఆపరేషన్ సింధు కొనసాగుతోంది. ఐదు రోజుల్లో ఇరాన్ నుంచి ఎనిమిది విమానాల్లో 1700 మందికి పైగా భారతీయులు స్వదేశానికి చేరుకున్నారు. 162 మంది భారతీయులు ఇజ్రాయెల్ నుంచి జోర్డాన్ సరిహద్దు దాటి వచ్చారు. టెల్‌అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయంనుంచి బస్సుల్లో భారతీయులను జోర్డాన్‌కి తరలిస్తున్నారు. అక్కడి నుంచి ప్రత్యేక విమానాల్లో స్వదేశానికి తీసుకొస్తున్నారు.

## పల్లె పల్లెకు.. మన పితాని కార్యక్రమం శ్రీకారం

పోడూరు మండలం పండితవిల్లూరు నుంచి ప్రారంభం


ఘనంగా కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సర వేడుకలు

మండల స్థాయి అధికారులు, ప్రజలతో ముఖాముఖి చర్చలో పాల్గోనున్న ఎమ్మెల్యే పితాని



**ప్రజాజ్యోతి ( జిల్లా స్టాఫ్ రిపోర్టర్) న్యూస్, జూన్ – 24 :** పల్లె పల్లెకు.. మన పితాని కార్యక్రమానికి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ పోడూరు మండలం పండితవిల్లూరు నుంచి శ్రీకారం చుట్టారు. గ్రామ పంచాయతీ వద్ద బుధవారం ఉదయం 8:30 నుండి 11 గంటల వరకు కూటమి ప్రభుత్వం మొదటి సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించనున్నారు. అనంతరం మండల స్థాయి అధికారులు, ప్రజలతో ముఖాముఖి చర్చా గోష్టి నిర్వహించనున్నారు. తదుపరి ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్న 12 గంటల వరకు కూటమి కుటుంబ సభ్యుల ఆత్మీయ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొనున్నారు. ఈ కార్యక్రమానికి టిడిపి, జనసేన, బిజెపి మండల,గ్రామ అధ్యక్షులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, గ్రామస్తులు తప్పనిసరిగా హాజరు కావాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ కార్యాలయ ప్రతినిధి రామాంజనేయులు ఒక ప్రకటనలో తెలిపారు.

## బదిలీ పై వెళ్లిన డాక్టర్ హరిత కు ఘనంగా సన్మానం



**ప్రజాజ్యోతి తుగ్గలి** మండల పరిధిలోని పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యాధికారిని గా పనిచేస్తూ నందవరం మండలం హాలహర్వి ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లిన డాక్టర్ హరిత కు పగిడిరాయి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు, వైద్య సిబ్బంది, మండల ప్రజలు, మంగళవారం పూలమాలతో ఘనంగా సత్కరించారు.

## విద్యార్థినులకు శక్తి యాప్ పై అవగాహన

చీరాలలో ఇన్స్పెక్టర్ సుబ్బారావు సూచనలు




**బాపట్ల జూన్ 24 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** బాలికల రక్షణకు శక్తి యాప్ వినియోగాన్ని ప్రోత్సహిస్తూ చీరాల 1టౌన్ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి ఐపీఎస్ ఆదేశాల మేరకు జరిగిన ఈ కార్యక్రమంలో ఇన్స్పెక్టర్ సుబ్బారావు, స్థానిక మహిళా డిగ్రీ కళాశాలలో 200 మంది విద్యార్థినిలతో సమావేశమయ్యారు. గుడ్ టచ్ బ్యాడ్ టచ్, సైబర్ నేరాలు, బాల్యవివాహాల నిషేధ చట్టం, ఫోక్సో చట్టంపై విద్యార్థినిలకు స్పష్టమైన అవగాహన కల్పించారు. అత్యవసర సమయంలో శక్తి యాప్‌లో బటన్ నొక్కితే పోలీసుల సహాయం తక్షణమే అందుతుందని తెలిపారు. తమ సమస్యలు భయపడకుండా పోలీసులతో పంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ రాజ్యలక్ష్మి, శక్తి బృందం, కళాశాల యాజమాన్యం పాల్గొన్నారు.

## అంగన్వాడి పైకప్పు మరమ్మతులు పూర్తి చేయాలని ఆదేశించిన... ఎంపీడీవో సిహెచ్ శ్రీనివాస బాబు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 24** పోలవరం మండలంలో ఏప్రిల్ నెలలో కురిసిన అకాల వర్షానికి ఈదురు గాలులకు పోలవరం ఏజెన్సీలోని వెంకరెడ్డి గూడెంలో తీవ్ర ప్రభావాన్ని చూపించింది. గ్రామంలోని అంగన్వాడీ కేంద్రం పైకప్పు పూర్తిగా ఎగిరిపోయింది. అంగన్వాడి కేంద్రం చుట్టూ ఉన్న లోపలి గోడలు వర్షానికి తడిచిపోయాయి. అలాగే విద్యా సామగ్రి, పిల్లల ఆట వస్తువులు అన్నీ తడిసిపోయాయి. పోలవరం ఎంపీడీవో సిహెచ్. శ్రీనివాస బాబు, తనిఖీలు చేసి మండల ప్రజా పరిషత్ నిధుల నుండి వారం రోజులలో అంగన్వాడి పైకప్పు ఏర్పాటు చేయమని పి. ఆర్. ఏ. ఈ. ని ఆదేశించారు.

# ప్రీ మాన్సూన్ డ్రై సోయింగ్ పద్ధతిలో ప్రకృతి వ్యవసాయంతో పండించిన పశుగ్రాసాన్ని పరిశీలిస్తున్న పశుసంవర్ధక శాఖ సహాయ సంచాలకులు.



**పాతపట్నం జూన్ 24, ప్రజా జ్యోతి న్యూస్** ప్రకృతి వ్యవసాయంలో ప్రి మాన్సూన్ డ్రై సోయింగ్ (పీఎం డిఎస్) పద్ధతిలో వేసిన 32 రకాల విత్తనాల పశు గ్రాసం పాడి పశువులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని పాతపట్నం ప్రాంతీయ పశువైద్యశాల సహాయ సంచాలకులు డాక్టర్ మంచు కరుణాకర్ రావు అభిప్రాయపడ్డారు. మండలంలో బడ్డుమర్రి గ్రామంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన పశుగ్రాసాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి సాగు అయిన తర్వాత భూములన్ని ఖాళీగా ఉంటున్నాయని, దానివలన వేసవి తర్వాత వేసిన పంటకు పోషక విలువలు అందక దిగుబడి తక్కువగా వస్తున్నదని చెప్పారు. అందువలన వేసవికాలంలో భూమి ఖాళీగా ఉండకుండా 32 రకాల విత్తనాలతో పశుగ్రాసాన్ని సాగు చేసి ,దానిని పశువులకు మేపి తద్వారా అధిక పాల దిగుబడి సాధించేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ పశుగ్రాస మొక్కలకు వేర్లలో నత్రజని స్థాపక బ్యాక్టీరియా ఉంటుందని, దానివలన తదుపరి పంటకు కావలసిన పోషకాలు సులభంగా అందుతాయని చెప్పారు. భూమి ఖాళీగా ఉండకుండా పశుగ్రాస సాగు చేయడం వల్ల భూమిలో వదులుతనము ఏర్పడి, వేరు వ్యవస్థ బలవంతంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని చెప్పారు. కనుక పాడి రైతులు తప్పనిసరిగా తమకున్న భూమిలో కొంత భాగం పశు గ్రాసంసాగుకు ఉపయోగించి, తద్వారా వరి పంట సాగులో కూడా దిగుబడి ఎక్కువగా వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని చెప్పారు. బొడ్డుమర్రి మరియు కోనంగి మరియు పరిసర గ్రామాల్లో సుమారుగా 325 మంది రైతులు 228 ఎకరాలలో ఈ 32 రకాల విత్తనాలు వేసుకుని పశుగ్రాసం సాగు చేస్తున్నారని ప్రకృతి వ్యవసాయ శిక్షకుడు పడాల మధుసూదన్ రావు చెప్పారు. ఈ పశుగ్రాసం మీ పెంచడం వల్ల పాలలో వెన్న శాతం పెరిగి తద్వారా పాల రేటు పెరుగుతుందని పాడి రైతుకు కూడా దానా ఖర్చు తగ్గి పాడి లాభసాటిగా ఉంచడానికి ఈ పశుగ్రాసం ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ పశుగ్రాస క్షేత్రాల పరిశీలన కార్యక్రమంలో పెద్దలోగిడి పశు వైద్యాధికారి డాక్టర్ కే మౌనిక ,సిబ్బంది నిరంజన్, మోహన్ బ్రెడ్ సంస్థ ప్రతినిధులు కొ జ్జి సూర్యనారాయణ, గ్రామ పెద్దలు బెజ్జిపల్లి నీలకంఠరావు,తదితరులు పాల్గొన్నారు.

# తిరుమలలో శ్రీవారి సన్నిధిలో కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ నిర్మాత ఎన్.కె.లోహిత్ దర్శనం!



**జూన్ 24, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** ప్రముఖ చలనచిత్ర నిర్మాత కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ నిర్మాతల్లో ఒకరైన ఎన్.కె.లోహిత్ శ్రీవేంకటేశ్వర స్వామి దర్శనార్థం తిరుమల చేరుకున్నారు. కె.వి.ఎన్ ప్రొడక్షన్స్ బ్యానర్‌పై సినిమాలు నిర్మిస్తున్న లోహిత్, ఈ ఉదయం విఐపి బ్రేక్ సమయంలో స్వామివారి సన్నిధిలో విశేష పూజలు జరిపారు. భక్తిశ్రద్ధలతో తన మొక్కులు చెల్లించుకుని, శ్రీవారి దర్శనం పూర్తి చేసుకున్నారు. అనంతరం ఆలయంలోని రంగనాయకుల మండపంలో వేద పండితులు వేదమంత్రాలతో ఆయనను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) అధికారులు లోహిత్‌ను పట్టు వస్త్రంతో సత్కరించి, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బందితో పాటు లోహిత్ సన్నిహితులు కూడా పాల్గొన్నారు. స్వామివారి దర్శనం తనకు అపార ఆధ్యాత్మిక శాంతిని, ఆనందాన్ని కలిగించిందని లోహిత్ తెలిపారు. తన రాబోయే చిత్ర ప్రాజెక్టుల విజయం కోసం స్వామి ఆశీస్సులు కోరినట్లు సమాచారం. తిరుమల దర్శనం తన జీవితంలో మరపురాని క్షణంగా నిలిచిపోతుందని ఆయన భావోద్వేగంతో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన తన సినీ ప్రస్థానంలో శ్రీవారి కృపతో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. తిరుమలలో ఈ దర్శనం లోహిత్‌కు ఆధ్యాత్మిక, వ్యక్తిగత అనుభవంగా మిగిలిపోయింది. ప్రస్తుతం లోహిత్ దళపతి విజయ్ ఆఖరి సినిమా జన నాయగన్ సినిమాని ఎంతో నిర్మిస్తున్నారు. ఈ సినిమాపై అభిమానుల్లో ఎన్నో భారీ అంచనాలు నెలకొన్నాయి. మరి ఈ మూవీతో ఎన్.కె.లోహిత్ ఎలాంటి హిట్ అందుకుంటారో చూడాలి.

# తిరుపతి జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళిక

రానున్న ఐదేళ్లలో దేశంలోనే నెంబర్ వన్ జిల్లాగా తిరుపతి...

స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ప్రొఫెసర్లతో సమావేశమైన తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి...





**జూన్ 24, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** రానున్న ఐదేళ్లలో తిరుపతి జిల్లాను దేశంలోనే నెంబర్ వన్ జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలియజేశారు. తిరుపతి జిల్లా అభివృద్ధిపై విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విద్యాలయం ప్రొఫెసర్లతో మంగళవారం తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తుడా చేపడుతున్న ప్రాజెక్టులను, అభివృద్ధి పనులను తెలియజేశారు. భవిష్యత్తులో తిరుపతి జిల్లా వ్యాప్తంగా తుడా చేపట్టదలచిన ప్రాజెక్టులను వివరించారు. తుడాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లను కోరారు. ఈ సందర్భంగా వారు స్పందిస్తూ తుడా భివృద్ధిలో తాము భాగస్వామ్యం అవుతామని తుడాకు కావలసిన సహాయ సహకారాలను తమ విద్యాలయం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తుడా చైర్మన్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాకు అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ రైల్వేస్టేషన్ లు, జాతీయ రహదారులు, సముద్ర మార్గం కూడా ఉందని వీటిని సద్వినియోగం చేసుకుంటూ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు గారు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ గారు తిరుపతి జిల్లా అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలియజేశారు. అంతకు మునుపు విద్యాలయం ప్రొఫెసర్లు తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని సాధనంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిస్ట్రక్చర్ విద్యాలయం ఇన్చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అయోన్,ఆర్కిస్ట్రక్చర్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్, ప్రణాళిక విభాగాధిపతి డాక్టర్ ప్రశాంత్ వర్ధన్, అర్బన్ డిజైన్ కోఆర్డినేటర్ డాక్టర్ కార్తీక్, స్కాలర్ సుమంత్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

# యస్వీయూలో యు.కె.డిప్యూటీ హైకమీషనర్



**జూన్ 24, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని యునైటెడ్ కింగ్‌డమ్ డిప్యూటీ హైకమిషనర్ విన్ ఓవెన్ మంగళవారం సందర్శించారు. యు.కె. ,ఆంధ్రప్రదేశ్ మధ్య బలమైన సంబంధాలను పెంపొందించడం ఈ పర్యటన లక్ష్యం . అందులో భాగంగా విద్య, సాంకేతికత మరియు ఆర్థిక అభివృద్ధి రంగాలను పరిశీలిస్తామన్నారు. వారు తన పర్యటన సందర్భంగా యస్వీయూ వైస్ ఛాన్సలర్, ఆచార్య అప్పారావు,రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు,ప్రిన్సిపాల్స్, డీన్స్ వారికి స్వాగతం పలికారు. విద్యావృద్ధి ఆవిష్కరణలకు ప్రయోజనం చేకూర్చడానికి ,కృత్రిమ మేధస్సు, జీవ శాస్త్రాలతో సహా వివిధ రంగాలలో యు.కె.యొక్క నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడంలో డిప్యూటీ హై కమిషనర్ ఆసక్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతీయ సంస్థలు ,పరిశ్రమలతో బలమైన భాగస్వామ్యాలను నిర్మించడానికి యు.కె.అంకితభావాన్ని పునరుద్ఘాటించారు. ఆంధ్రప్రదేశ్ డైనమిక్ విద్యా దృశ్యాన్ని,అభివృద్ధి చెందుతున్న ఐ.టీ రంగంలో సహకారానికి అపారమైన అవకాశాలను వారు చర్చించారు. పరస్పర ప్రయోజనకరమైన ఫలితాలను ఇచ్చే ,రెండు ప్రాంతాల ఆర్థిక శ్రేయస్సుకు దోహదపడే ,ఉమ్మడి పరిశోధన, విద్యా మార్పిడి మరియు వాణిజ్య వెంచర్ల కోసం స్పష్టమైన మార్గాలను అన్వేషించడం తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీకృష్ణ రాయల ,లక్ష్మీ పడిలేటి, శ్రీనివాస్ పూర్వ అధ్యక్షులు, ఎన్ ఈ ఐ ఎల్ ఐ టి తిరుపతి డైరెక్టర్ శశి కుమార్ పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి బీసీ హాస్టల్ ఫుడ్ పాయిజన్ ఘటనపై ఎంపీ గురుమూర్తి తీవ్ర ఆగ్రహం



**జూన్ 24, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీకాళహస్తిలోని ప్రభుత్వ బాలుర బీసీ హాస్టల్‌లో కలుషిత ఆహారం కారణంగా పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో సుమారు 16 మంది విద్యార్థులు అనారోగ్యానికి లోనై శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్ కి తరలించబడ్డారు. ఈ విషయం తెలిసిన వెంటనే డిల్లీలో ఉన్న ఎంపీ గురుమూర్తి చరవాణి ద్వారా స్థానిక ప్రజా ప్రతినిధులతో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. అనంతరం జిల్లా బీసి సంక్షేమ శాఖ అధికారితో మాట్లాడిన ఎంపీ విద్యార్దులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఘటనకు దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలకు అందించే ఆహారం విషయంలో నిర్లక్ష్య ధోరణి సహించారనిదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలసిన భాద్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాలలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

## యస్వీయూలో జాబ్ మేళా







**జూన్ 24, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలోని స్టూడెంట్స్ వెల్ఫేర్ కల్చరల్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో ఈ జూలై నెల 6 వ తేదీ ఎం. ఆర్. ఎఫ్. సంస్థ నిర్వహించబోతున్న ఉద్యోగ మేళా బ్రోచర్ ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అప్పారావు, రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు , డైరెక్టర్ ఆచార్య మురళీధర్ , కో ఆర్డినేటర్ పత్తిపాటి వివేక్ ఆవిష్కరించారు. యస్వీయూలో నిర్వహిస్తున్న జాబ్ మేళా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికేనని వారు చెప్పారు. డిప్లొమా, ఏదైనా డిగ్రీ చదివిన విద్యార్థులు అందరూ ఈ ఇంటర్వ్యూకు హాజరుకావచ్చని, కేవలం అబ్బాయిలే అర్హులని ఎ.ఆర్.ఎఫ్ . ప్రతినిధి ఆర్. వెంకటరామన్ తెలిపారు.ఏ విద్యార్థి అయినా ప్రతిభ చూపి ఉద్యోగం పొందే అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవచ్చని, ఉపాధిని పొందాలని విశ్వవిద్యాలయ అధికారులు అన్నారు.

## పేదోడి ఆకలి తీర్చడానికే అన్నా క్యాంటీన్లు

ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ



**పోడూరు /ఆచంట, జూన్ 24,ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ).** పేదవాడికి తక్కువ ధరకే నాణ్యమైన భోజనం అందించి వారి ఆకలి తీర్చడానికి అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. పశ్చిమగోదావరి జిల్లా ఆచంట కచేరి సెంటర్ లోమంగళవారం రూ 61 లక్షలతో నిర్మించనున్న అన్నా క్యాంటీన్ కు ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ శంకుస్థాపన చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు సబ్సిడీతో కూడిన నాణ్యమైన భోజనం అన్న క్యాంటీన్ ల ద్వారా అందిస్తున్నామని త్వరలోనే భవన నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా మరో 60 అన్న క్యాంటీన్ లు అందుబాటులోకి రానున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు . ఈకార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, మండల టిడిపి అధ్యక్షుడు చిలుకూరి సీతారాం, సిద్ధాంతం డీసీ చైర్మన్ తమ్మినీడి ప్రసాద్, మండల జనసేన అధ్యక్షుడు జవ్వాది బాలాజీ శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యురాలు దాసిరెడ్డి పుణ్యవతి, తమ్మినీడి పృధ్వి, కేతా మీరయ్య, గొడవర్తి శ్రీరాములు బీరా నరసింహమూర్తి, చిలుకూరి సత్యవతి మన్నే విజయ రాధిక, తాసిల్దార్ జి కనకరాజు,ఎంపీడీవో కృష్ణమోహన్ వివిధ శాఖల అధికారులు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# స్విమ్స్ కార్మికులు యాజమాన్యంతో డీసీఎల్ కార్యాలయంలో జరిగిన చర్చలు విఫలం

**పోరాటాన్ని తీవ్రతరం చేయాలని యూనియన్ తీర్మానం**





**జూన్ 24, తిరుపతి జిల్లా ప్రతినిధి (ప్రజాజ్యోతి)** స్విమ్స్ కార్మిక సమస్యలపై నేడు కార్యాలయం వద్ద కార్మికులు పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ధర్నా అనంతరం డీసీఎల్ కార్యాలయంలో సిమ్స్ యాజమాన్యం కార్మికులు సిఐటియు నేతలతో చర్చలు జరిగింది. కార్మికులు పెట్టిన 9 డిమాండ్లు అంగీకరించి యాజమాన్యం అమలు చేయకుండా దాటావేయడం తో ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి అన్నారు. ఈ సందర్భంగా ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి సిఐటియు జిల్లా అధ్యక్షులు జి బాలసుబ్రమణ్యం, స్విమ్స్ వర్కర్స్ యూనియన్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే వేణుగోపాల్ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ స్విమ్స్ ఆస్పత్రి ఏర్పాటైనప్పటి నుంచి దాదాపు మూడు దశాబ్దాలుగా స్విమ్స్ లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కారం కావడంలేదని డైరెక్టర్లు మారుతున్న అధికారులు మారుతున్న డాక్టర్లు మారుతున్న కార్మికుల సమస్యలు పరిష్కారం కావడం లేదని ఎన్నిసార్లు స్విమ్స్ యాజమాన్యానికి వినతులు ఇచ్చిన వారి సమస్య పట్టించుకున్న నాథుడే లేదని అన్నారు. కార్మికులు చేస్తున్న సమ్మె న్యాయబద్ధమైన చట్టబద్ధమైన సమ్మె అని డి సి ఎల్, ఏసియన్ స్వయంగా కార్మికుల ధర్నా కార్యక్రమం దగ్గరికి వచ్చి మీరు చేస్తున్న న్యాయమైన పోరాటం తప్పక విజయవంతం అవుతుందని ఇదే రకంగా మీ పోరాటాన్ని కొనసాగించాలని వారు కూడా తెలిపారు. యాజమాన్యం చాలా మొండిగా వ్యవహరిస్తుందని ఈనెల 28వ తేదీకి మరల వాయిదా వేయడం జరిగిందని అప్పటికి కూడా సమస్య పరిష్కారం కాకపోతే కేసు కట్టి కోర్టు పంపుతామని తెలిపారు. స్విమ్స్ కాంట్రాక్ట్ కార్మికులను టిటిడీ లో విలీనం చేసుకున్నప్పుడు శ్రీ లక్ష్మీ శ్రీనివాస మాన్ పవర్ కార్పొరేషన్ చేర్చుకున్నారని అప్పుడు శానిటేషన్ అనే పేరును అధికారులు రాసి టీటీడీకి పంపడంతో శానిటేషన్ విభాగమే లేనప్పుడు ఇది వీరికి ఎట్లా వర్తిస్తుందని వీరికి వర్తించదని టీటీడీ చెబుతుంది. అధికారులు చేసిన తప్పుకు కార్మికులు బలయ్యారు అధికారులు చేసిన తప్పులు అధికారులే సరిదిద్దుకోవాలి శానిటేషన్ పేరును తొలగించాలి జీతాలు పెంచాలి. కార్మికుల పెట్టిన తొమ్మిది డిమాండ్లను పరిష్కరించాలి. లేకుంటే ఈ పోరాటాన్ని ఉధృతం చేస్తామని ఆ పరిస్థితి తెచ్చుకోకుండా సిమ్స్ యాజమాన్యం కార్మికుల పట్ల సానుకూలతతో వ్యవహరించి ఈ సమస్యను జఠిలం కాకుండా త్వరగా పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సీఐటీయూ నాయకులు పి బుజ్జి ఈ కార్యక్రమంలో సిమ్స్ వర్కర్స్ రవి,సూరి, భాష, కోటయ్య, వెంకటేష్, బొట్టు వెంకటేష్, మారి ముత్తు, జయమ్మ, రజనీకాంత్, రాజశేఖర్, రత్న వేలు, మునికృష్ణ, గోపి, సుబ్రహ్మణ్యం, కృష్ణయ్య, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

# అకాల మరణం పొందిన స్నేహశీలి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు డాక్టర్ మీనాక్షి రెడ్డి గారి సంతాప సభ



**బద్వేల్ జూన్ 24 (ప్రజా జ్యోతి న్యూస్)** సేవా తత్పరుడు నిరాడంబరుడు స్నేహశీలి విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులుగా పనిచేసిన కీ.శే. డాక్టర్ మీనాక్షి రెడ్డి సంతాప సభ విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో ఘనంగా జరిగింది, ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు డాక్టర్ మీనాక్షి రెడ్డి కొడుకు డాక్టర్ మధుసూదన్ రెడ్డి విచ్చేసి అనంతరం కీర్తిశేషులు డా. మీనాక్షి రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు, అనంతరం వారు మాట్లాడుతూ ఆయన మెడికల్ ఆఫీసర్ గా పనిచేసి బద్వేల్ ప్రాంత వాసులకు అందరికీ తెలిసిన వ్యక్తిగా సేవా కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనేవాడని విశ్రాంత సంఘ భవనానికి విశేషంగా కృషిచేసి ఎంతో తోడ్పడ్డాడని, ఆయన కాలములో అనేక చెట్లు నాటి వనవృక్షాన్ని పెంచినాడని వయోవృద్ధులకు రెండు నెలలకు ఒకసారి మెడికల్ క్యాంప్ ఏర్పడేసి బీపీ షుగర్ లాంటివి చెక్ చేయడం జరిగిందని వయోవృద్ధులు ఆరోగ్యంగా ఉండే విధంగా కృషి చేసిన వ్యక్తిని ఆయన సేవలు ఉద్యోగుల సంఘానికి ఎంతో ఉపయోగపడ్డాయన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షులు పుల్లంరాజు, ఎద్దుల రాం సుబ్బారెడ్డి, కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, కోశాధికారి గంగన్న, ఉపాధ్యక్షుడు, ఆర్గనైజింగ్ కార్యదర్శి ముల్లపాటి పిచ్చయ్య, ఉపాధ్యక్షులు ఆనందరావు, రాఘవరెడ్డి లక్ష్మిరెడ్డి, మహబూబ్ సాహెబ్, గ్రేసియస్ మెడికల్ ఆఫీసర్ నరసింహారెడ్డి, జయరాం రెడ్డి, లక్ష్మీనరసయ్య, కె.వి సుబ్బారెడ్డి తదితరులు పాల్గొని ఆయనకు నివాళులర్పించారు.


# జూలై 9న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**బద్వేల్ జూన్ 24 (ప్రజా జ్యోతి న్యూస్)** స్థానిక పట్టణంలో మంగళవారం నాడు కార్మిక వర్గాన్ని బానిసలుగా మార్చే 4 లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలని, కాంట్రాక్ట్ -ఔట్సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని తదితర డిమాండ్ల సాధనకై కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు 2025 జూలై 09వ తేదీన జరుగుతున్న దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనుటకై మున్సిపల్ కమిషనర్ వి.వి నరసింహారెడ్డి గారికి బద్వేలు మున్సిపల్ వర్కర్స్ఏ ఎంప్లాయిస్ యూనియన్(సిఐటియు) పట్టణ కమిటీ ఆధ్వర్యంలో సమ్మె నోటీసును అందించడం జరిగింది. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె. శ్రీనివాసులు మాట్లాడుతూ భారతదేశంలో స్వతంత్రం రాక పూర్వమే బ్రిటీష్ కాలం లోనే ప్రాణ త్యాగాలు చేసి పోరాడి సాధించుకున్న ట్రేడ్ యూనియన్ చట్టం-1926, వర్క్ మెన్ కంపెన్సేషన్ యాక్ట్-1923, వేతనాల చెల్లింపు చట్టం-1935 తో సహా కనీస వేతనాల చట్టం-1948, బోనస్, గ్రాట్యూటీ, ఈపీఎఫ్, ఈఎస్ఐ వంటి 29 చట్టాలను కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్స్ గా మార్చివేసిందని,ఈ లేబర్ కోడ్స్ వలన సంఘము పెట్టుకునే హక్కును, సమ్మె హక్కును నిర్వీర్యం చేస్తున్నాయని,ఉద్యోగ విధానంలో ఫిక్స్ డ్ టర్మ్ ఎంప్లాయిమెంట్ విధానం ద్వారా ఉద్యోగ భద్రత లేకుండా కార్మికులను బానిసలుగా మార్చి వేస్తాయని,వేతనాల కోసం బేరసారాలాడే హక్కులను కార్మికులు కోల్పోతారని, ఇంతటి ప్రమాదకరమైన లేబర్ కోడ్స్ ను వెంటనే రద్దు చేయాలని,మన రాష్ట్రంలో ఆప్కాస్ సంస్థను రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు కార్మికులను అప్పగించాలనే రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకొని, మునిసిపల్ పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఇంజనీరింగ్ ,ఎన్.ఎం.ఆర్, డైలీ వేజ్, కోవిడ్, క్లాప్ డ్రైవర్లకు జీవో ఎంఎస్ నెంబర్ 36 తేదీ:-01-03-2024 ప్రకారం జీతాలు పెంచి చెల్లించాలని, వయో పరిమితిని ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగానే 62 సంవత్సరాల కు పెంచాలని, గత రాష్ట్రవ్యాప్త 17 రోజుల సమ్మె కాలపు ఒప్పందాలైన రిటైర్మెంట్ బెనిఫిట్స్, ఎక్స్ గ్రేషియా పెంపు, దహన సంస్కారాలకు 15 వేల నుండి 20వేలకు పెంపు, సంక్షేమ పథకాల అమలు, మున్సిపల్ స్కూల్ స్వీపర్స్ కు కనీస వేతనాల అమలు, పర్మినెంట్ ఉద్యోగులకు డిఏ, సరెండర్ లీవ్ ల బకాయిల చెల్లింపు, సిక్కు డెత్ మరియు రిటైర్మెంట్ పోస్టుల భర్తీలో కుటుంబ సభ్యులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని మరియు తదితర డిమాండ్ల పరిష్కారానికై 2025 జూలై 09వ తేదీ కేంద్ర కార్మిక సంఘాల పిలుపు మేరకు దేశవ్యాప్త సమ్మె నిర్వహిస్తున్నామని ఇప్పటికైనా కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక సంఘ నాయకుల్ని చర్చలకి ఆహ్వానించి సమ్మె నివారణ చర్యలు చేపట్టాలని లేనిపక్షంలో సమ్మె మూలంగా ప్రజానీకానికి ఎదురయ్యే ఇబ్బందులకు అసౌకర్యానికి కేంద్ర -రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ పట్టణ అధ్యక్షులు పులి శాంప్రవీణ్, కార్యనిర్వాహక అధ్యక్షులు దియ్యాల హరి, ఉపాధ్యక్షులు గంటా శ్రీనివాసులు,దియ్యాల దేవమ్మ, కార్యదర్శులు బద్వేల్ ప్రవీణ్ కుమార్, నేలటూరి పాలయ్య, కోశాధికారి కాలువ శివకుమార్, కమిటీ సభ్యులు, ఇండ్ల చంద్రశేఖర్, కార్మికులు చంద్ర,రామయ్య,రామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాన మంత్రిజీవన్ జ్యోతి భీమా యోజన పథకం పేదలకుగొప్ప వరం.

**కేంద్ర ప్రభుత్వ బీమా పథకం ద్వారా బీమా దారుని కుటుంబానికి ఆర్థిక భరోసా. ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు.**




**పోడూరు, జూన్ 24,** ప్రజాజ్యోతి న్యూస్(రిపోర్టర్ కేకే ఆర్ వెంకట్ ). ప్రధానమంత్రి జీవన్ జ్యోతి భీమా యోజన పథకం పేదలకు గొప్ప వరమని పోడూరు ఇండియన్ బ్యాంక్ మేనేజర్ బొంతు దుర్గారావు అన్నారు.పశ్చిమగోదావరి జిల్లా పోడూరు మండలం పోడూరు గ్రామంలో ఇటీవల అనారోగ్య సమస్యతో మరణించిన గుడాల రాజేష్ బాబు కుటుంబానికి ప్రధాన మంత్రి జీవనజ్యోతి భీమా యోజన ద్వారా వచ్చిన రెండు లక్షల రూపాయలు చెక్కును మాజీ సర్పంచ్ రుద్రరాజు వరహాల రాజు చేతుల మీదుగా మంగళవారం లబ్ధిదారు ( నామిని) గుడాల వెంకటేశ్వరరావుకి అందజేశారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ సామాజిక భద్రతా పథకాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ బ్యాంక్ జోనల్ ఆఫీస్ ఫైనాన్షియల్ ఇంక్లూషన్ సీనియర్ మేనేజర్ అజ్జల నరేష్ కుమార్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రజలందరికీ భీమా ఉండాలన్న ఉద్దేశంతో ప్రారంభించిన గొప్ప భీమా పథకం అని ఈ పథకం లో చేరి ఏడాదికి కేవలం 436 రూపాయలు ప్రీమియంతో రెండు లక్షలు ఇన్సూరెన్స్ పొందవచ్చున న్నారు. పాలసీదారుడు ఏ కారణం చేతనైన మరణిస్తే 2 లక్షల రూపాయలు ఇంటికి చేరేటట్లు ఈ పథకం ను రూపొందించారన్నారు . దీంతో ఆర్థిక ఇబ్బందులు నుంచి కొంతవరకు బయటపడవచ్చు అన్నారు . ఈపథకానికి 18 నుంచి 50 సంవత్సరాలు లోపు ఉన్న బ్యాంక్ ఖాతాదారులు ఈ ప్రభుత్వ బీమా పథకంలో చేరి లబ్ధి పొందవచ్చునన్నారు . బ్యాంక్ అకౌంట్లో 436 రూపాయలు ఉంటే ఆటో డెబిట్ ప్రాసెస్ లో సంవత్సరానికి ఒకసారి అకౌంట్ భీమా రుసుము ( ప్రీమియం) చెల్లించబడుతుందన్నారు. రోజుకి సుమారుగా ఒక రూపాయి ఇరవై పైసలు మాత్రమే పడిందన్నారు. ప్రజలందరూ ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని ఖాతాదారులకు ఆయన తెలిపారు . వరహాల రాజు మాట్లాడుతూ గుడాల రాజేష్ బాబు ని ఈ ప్రభుత్వ భీమా పథకంలో చేరేటట్లు ప్రోత్సహించి ఆ కుటుంబానికి ఎంతో మేలు చేసినందుకు బ్యాంక్ అటెండర్ మీసాల పుల్లారావు ను అభినందించారు. కార్యక్రమంలో బ్యాంక్ ఏబీఎమ్ ముని చరణ్ తో పాటు బ్యాంక్ సిబ్బంది, ఖాతాదారులు పాల్గొన్నారు.

## సేవలకు గుర్తింపుగా ఘన సత్కారం

**గార మండలానికి బదిలీ అయిన పశువర్ధన శాఖ ఏ.డి బాలకృష్ణ**

**ఘనంగా సత్కరించిన సిబ్బంది**





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** పొందూరు ప్రాంతీయ పశువైద్య శాల ఏ.డి గావిధులు నిర్వహించిన డాక్టర్ పి.ఎస్.జి బాలకృష్ణ ను పశువైద్య సిబ్బంది మంగళవారం నాడు ఘనంగా సత్కరించారు. సాధారణ బదిలీ లో భాగంగా ఈయన పొందూరు నుండి గార మండలానికి బదిలీ అయ్యారు. ఈ మేరకు ఆయనను పశువైద్య సిబ్బంది ఘనంగా సత్కరించి, ఆయన చేసిన సేవలను కొనియాడారు. రైతులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మూగజీవులకు ఎన్నో రకాల వైద్య సేవలను అందజేశారు. గార మండల పశు వర్ధన శాఖ ఏ.డి గా సేవలు అందజేసి మరింత గా పేరు ప్రఖ్యాతలు సాధించాలని ఆకాంక్షించారు. ఈయన స్థానంలో ఈ మధ్య కాలంలో పొందూరు మండలానికి గోరు రఘునాథ్ నియమితులయ్యారు. ఈయన గతంలో టెక్కలి లో విధులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సహాయ సంచాలకులు జి రఘునాథ్ ,జయ ప్రకాష్ , వైద్య అధికారులు ,పొందూరు ,జి సిగడాం మండలాల పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## శరణు శరణు పైడితల్లమ్మ

**ఘనంగా అమ్మవారి మారో వారం**

**వేకువ జామున నుండి ఆలయానికి పోటెత్తిన భక్తులు**





**పొందూరు ,ప్రజా జ్యోతి న్యూస్ :** ఉత్తరాంధ్ర ప్రజల ఆరాధ్య దైవం శ్రీ పొందూరు పైడితల్లి అమ్మవారి పండుగ మహోత్సవాలు దిగ్విజయంగా ముగిశాయి. ఈ నేపథ్యంలో మారో వారం సందర్భంగా పొందూరు మండల కేంద్రంలో వెలసియున్న పైడితల్లి అమ్మవారి ఆలయానికి భక్తులు వేకువ జాము నుండి పోటెత్తారు. అమ్మవారికి పసుపు, కుంకుమ , ముర్రాటలతో ప్రత్యేక పూజలు చేసి మ్రొక్కులు చెల్లించుకున్నారు. భక్తులు అధిక సంఖ్యలో తరలి రావడంతో ఆలయ ప్రాంగణంలో సందడి వాతావరణం నెలకొంది. ఆద్యాత్మిక భావనతో వెల్లివిరిసింది. దీంతో అమ్మవారి పండుగ మహోత్సవం నేటితో వైభవంగా ముగిసింది

## హోమ్ కంపోస్ట్ తయారీపై మహిళలకు అవగాహన కల్పించిన మున్సిపల్ కమిషనర్



**బద్వేల్ జూన్ 24 (ప్రజా జ్యోతి న్యూస్)** పురపాలక సంఘం పరిధిలోని రామాంజనేయ నగర్, గాంధీనగర్ నందు ఈరోజు ఉదయం ఫీల్డ్ విజిట్ చేసిన మునిసిపల్ కమీషనర్ నరసింహారెడ్డి, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్ సప్లై సిబ్బంది నిత్యం వార్డులలో తిరుగుతూ ఎటువంటి వాటర్ లీకేజీలు లేకుండా చూడాలన్నారు. వాటర్ సప్లై సిబ్బంది తో కలిసి క్లోరిన్ టెస్ట్ చేయడం జరిగింది. అంతేకాకుండా స్థానిక మహిళలకు హోమ్ కంపోస్ట్ తయారీ గురించి దానిద్వారా కలిగే లాభాల గురించి అవగాహన కల్పించారు. పొదుపు సంఘాల్లో లేని మహిళలను పొదుపు సంఘాల్లో చేరాలని వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ తో పాటు మునిసిపల్ సిబ్బంది నరసయ్య, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య పనులను విస్తృతంగా చేపట్టాలి





సీజనల్ వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలి
పంచాయతీ కార్యదర్శుల సమావేశంలో
డి.ఎల్.పి. ఓ ఏ.గోపి బాల

**పొందూరు , ప్రజా జ్యోతి న్యూస్ :** రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పొందూరు మేజర్ పంచాయతీ పరిధిలో గల అన్ని వీధులలో విస్తృతంగా పారిశుద్ధ్య పనులు చేపట్టాలని శ్రీకాకుళం డి.ఎల్.పి. ఓ ఏ.గోపి బాల ఆదేశించారు. పొందూరు మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం నాడు పంచాయతీ కార్యదర్శులతో రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేపడుతున్న ఇంటి పన్నులు,ఆధార్ సీడింగ్ ,శానిటేషన్ ,వాటర్ సప్లై తదితర అంశాలపై రివ్యూ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వర్శకాలన్ని దృష్టి లో పెట్టుకుని ఎటువంటి అంటువ్యాధులు ప్రబలకుండా పంచాయతీ సిబ్బంది శరవేగంగా పారిశుద్ధ్య పనులను చేయించాలన్నారు. బ్లీచింగ్ , క్లోరినేషన్ , కాలువ లు శుభ్రం చేయడం ,డంపింగ్ వంటి పారిశుద్ధ్య పనులు చేయించి వ్యాధులు ప్రబలకుండా అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ మన్మధ రావు ,ఈ. ఓ.పి.ఆర్.డి పొందూరు సింహాచలం, పంచాయతీ ఈ. ఓ మోహన్ బాబు ,పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# రైతులకు మేలు చేసేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం





మండల వ్యవసాయ శాఖ అధికారి బి బాబ్జీ

**జి సిగడాం,ప్రజా జ్యోతి న్యూస్ :** రైతులకు మేలు చేసేందుకు పొలం పిలుస్తోంది కార్యక్రమం ఎంతగానో దోహదం చేస్తుందని మండల వ్యవసాయ శాఖ అధికారి బి బాబ్జీ పేర్కొన్నారు. జి సిగడాం మండలం వ ఆనంద పుర అగ్రహారం గ్రామాలలో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక రైతులతో కలిసి పొలాలను పరిశీలించారు. అనంతరం పలు సూచనలు ,సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పంట వేసుకున్నప్పటి నుండి నూర్పు వరకు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలని సూచించారు. సేంద్రీయ ఎరువులను పంట సాగులో వినియోగించడం వల్ల భూసారం పెరిగి అధిక ఉత్పత్తి లభిస్తుందని తెలిపారు. పొలం పిలుస్తుంది కార్యక్రమ ద్వారా ప్రతీ మంగళ , బుధ వారా లలో పంట పొలాలను సందర్శించి రైతులకు సూచనలు అందించడం జరుగుతుందని ,ప్రతీ ఒక్క రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు.

## అనంతగిరి ఎస్.ఐ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ



**అనంతగిరి జూన్ 24. ప్రజా జ్యోతి న్యూస్.రిపోర్టర్ శంకర్.** మాదకర ద్రవ్యాలకు దూరంగా ఉండండి, యువతరాన్ని నాశనం చేసే మాధవ ద్రవ్యాలకు గంజాయి కు దూరంగా ఉండాలని వాటి జోలికి వెళ్లొద్దని.అనంతగిరి పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ డి.శ్రీనివాసరావు కోరారు.ప్రపంచ మాదకద్రవ్యలవినియోగం అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా. అనంతగిరి మండల కేంద్రం లో స్థానిక పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించడం జరిగింది.ర్యాలీని ఉద్దేశించి ఎస్.ఐ శ్రీనివాసరావు మాట్లాడుతూ యువతీ యువకులతో పాటు అనేక వయసుల వారు మాదిగ ద్రవ్యాలకు బానిసవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ భవిష్యత్తును నాశనం చేస్తుందని.యువత డ్రగ్స్ కు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు. గంజాయి తాగుట.అక్రమ రవాణాలో పాల్గొన రాదనిపిలుపునిచ్చారు. గంజాయి వద్దు.జీవితం ముద్దు అనే నినాదంతో అనంతగిరి సంతబయలు నుండి అంబేద్కర్ కూడలి వరకు ర్యాలీ నిర్వహించి మానవహారం గఏర్పడడం జరిగింది. జిల్లా ఎస్పీ అమిత్ బర్ద్ ఆదేశాలతో జరిగిన ర్యాలీలో తెలుగుదేశంపార్టీ నాయకులు పాంగి సందీప్, మోస్య రంజిత్, పోలీస్ శాఖ సిబ్బంది ఏ.ఎస్ఐ వెంకట్రావు, కానిస్టేబుల్స్ గిరి, గురు జూనియర్ కాలేజ్ సివిక్స్ మాస్టర్ నాయుడు ( జూనియర్ కాలేజ్ )విద్యార్థులు.విద్యార్థినిలు అలాగే ఆటో డ్రైవర్లు టాక్సీ డ్రైవర్లు యువత తదితరులు పాల్గొన్నారు..

## ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులు ఉన్న క్రీడా ఫుట్బాల్ క్రీడా మాజీ ఎమ్మెల్యే జితేంద్ర గౌడ్



**గుంతకల్లు జూన్ 24 (ప్రజా జ్యోతి):** ఏఐఎఫ్ఎఫ్ గ్రాస్రూట్ ఫూట్ బాల్ డే సందర్భంగా శ్రవణ్ మరియు గోపిరెడ్డి,కోచ్ శ్రీనివాస్ రావ్ ఆహ్వానం మేరకు గుంతకల్లు మాజీ శాసనసభ్యులు,తెదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్. జితేంద్ర గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై పట్టణం నందు జరిగిన ఈ ఫూట్ బాల్ పోటీలో విజేతల కు అవార్డులు ప్రశంసా పత్రాల అందించడం జరిగింది.ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు జితేంద్ర గౌడ్ ప్రసంగిస్తూ ప్రపంచవ్యాప్తంగా కోట్లాదిమంది అభిమానులన్న తిలకించే క్రీడ,అభిమానులు ఉన్న క్రీడా ఫుట్బాల్ క్రీడని అన్నారు.భారతదేశంలో క్రికెట్ తర్వాత అత్యంత ప్రాధాన్యత కలిగిన క్రీడగా ఈ ఫుట్బాల్ గేమ్ ప్రసిద్ధి చెందిందన్నారు. ముఖ్యంగా ఈశాన్య రాష్ట్రాల్లో ఫుట్బాల్ గేమ్ ఒక సాంప్రదా య క్రీడాగా పేరుగాంచిందని ఆ రాష్ట్రాలకు చెందిన సునీల్ ఛేత్రి వంటి ఆటగాళ్లు భారత జట్టుకు సారదులుగా ఉండి ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. మన గుంతకల్లు పట్టణంలో చిన్నారులకు శిక్షణ ఇవ్వడం సంతోషమని ఈశాన్య రాష్ట్రాల ఆటగాళ్ల మాదిరిగా మన గుంతకల్లు పట్టణం నుంచి భవిష్యత్తులో భారత జట్టులో చోటు కల్పించే విధంగా ఈ చిన్నారులకు శిక్షణ ఇవ్వాలని ఫుట్బాల్ అకాడమీ యాజమాన్యాన్ని కోరడం జరిగింది. కోచ్ ఇచ్చిన శిక్షణతో విజేతులుగా మన పట్టణానికి కప్పులు తీసుకురావాలి, అలాగే మరిన్ని ఉన్నత శిఖరాలకు ఎదగాలని, గెలుపొందిన వారికి జ్ఞాపకాలు అందజేస్తూ అభినందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో అనిల్ గౌడ్,క్రీడా యాజమాన్యం మరియు తెదేపా శ్రేణులు పాల్గొన్నారు.

## ఆంధ్రా-ఒడిశా సరిహద్దుల్లో అంతర్ రాష్ట్ర ఉమ్మడి దాడులు..



**పాతపట్నం జూన్ 24 ప్రజా జ్యోతి న్యూస్** ఆంధ్రా-ఒడిశా సరిహద్దులో జరుగుతున్న నాటు సారా తయారీ అమ్మకాల పై శ్రీకాకుళం ప్రొహిబిషన్ ఎక్సైజ్ డిప్యూటీ కమీషనరు డి. శ్రీకాంత్ రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ పి. రామచంద్రా రావు, డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఆఫీసర్ సి. హెచ్. తిరుపతి నాయుడు ఒడిశా రాష్ట్ర గంజాం ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్ మరియు ఒడిశా రాష్ట్ర గజపతి జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ ఎక్సైజ్ ప్రదీప్ కుమార్ సాహు సంయుక్తముగా మంగళవారం దాడులు నిర్వహించారు. ఆంధ్రా లోని పాతపట్నం, మెళియాపుట్టి, కొత్తూరు మండలాల యొక్క ఆంధ్ర-ఒడిశా బోర్డర్ నందు ఉన్న ఒడిశా గ్రామములైన శిరడా, గురిసింగిగూడ, కొత్తగూడ, దిద్దినగూడ, మరియు తమిలగూడ మొదలగు గ్రామాల్లో దాడులు నిర్వహించగా సుమారు 7700 లీటర్ల పులిసిన బెల్లపు వూటను ధ్వంసం చేసి, 1520 లీటర్ల నాటు సారాయిని స్వాధీనము చేసుకోని కేసులు నమోదు చేయడమైనది పాతపట్నం ఎక్సైజ్ స్టేషన్ మరియు మొబైలు పార్థి సి. ఐ. కోట కృష్ణా రావు ఒక ప్రకటనలో తెలియజేశారు. నవోదయం-2 కార్యక్రమము జరుగుతున్నదని ఇందులో భాగములో పాతపట్నం మండలం లోని నాటు సారా తయారీని నిర్మూలించామని అదే విధముగా కొత్తూరు, మెళియాపుట్టి మండలాల లోని కొన్ని గ్రామాలు కూడా పూర్తిగా నాటు సారా తయారిని నిర్మూలించామని ఈ గ్రామాలలోనికి ఒడిషా రాష్ట్రము నుండి ఎటువంటి సప్లయ్ లేకుండా చేయటమే ఈ దాడుల ముఖ్య ఉద్దేశ్యమని ఆయన తెలిపారు. ఈ దాడులలో ఒడిషా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రదీప్ కుమార్ సాహు తో పాటుగా ఒడిషా రాష్ట్ర పర్లాఖిముండీ, కాశీనగర్, రాయిఘడ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు, రెండు జిల్లాల మొబైలు ఇన్స్పెక్టర్లు సిబ్బంది ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లోని పాతపట్నం, కొత్తూరు, పలాస స్టేషన్ల ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు, శ్రీకాకుళం టాస్క్ ఫోర్స్, పలాస టాస్క్ ఫోర్స్ ఎక్సైజ్ ఇన్స్పెక్టర్లు వారి సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలు,

మండల కమిటీల పరిశీలన... నియోజకవర్గ ఇన్చార్జ్, ఏపీ ట్రై కార్ చైర్మన్ బొరగం శ్రీనివాసులు



**పోలవరం ప్రజా జ్యోతి న్యూస్ జూన్ 24** బుట్టాయగూడెం మండలం బుసరాజు పల్లి నియోజకవర్గం క్యాంప్ కార్యాలయంలో జరిగిన తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీలు మండల కమిటీలు గురించి నియోజవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ బొరగం శ్రీనివాసులు అధ్యక్షతన కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ కమిటీల పరిశీలకులు అంగర. రాంగ్మోహన్, మరొక పరిశీలకులు అనపర్తి. వెంకట్ నారాయణ, ఆధ్వర్యంలో నియోజవర్గ మీటింగ్ నిర్వహించడం జరిగింది. పోలవరం నియోజవర్గ ఇంచార్జ్ బొరగం. శ్రీనివాసులు, మాట్లాడుతూ ఏడు మండలాలకు గాను ఏడు మండలాలకు పరిశీలకులను నియమించడం జరిగింది ఏడు మండలాలకు మండల పరిశీలకులు వెళ్లి అక్కడ లోకల్ నాయకులతో కలిపి గ్రామ కమిటీలు నియమిస్తారని తెలిపారు. కుక్కునూరు మండలానికి పరిశీలకులుగా మాటూరు. వెంకటరామయ్య, వేలేర్పడు మండల పరిశీలకులుగా ఎం. నారాయణ. ప్రసాద్, టీ నర్సాపురం మండల పరిశీలకులుగా గుట్ట. వెంకటేశ్వరరావు, జీలుగుమిల్లి మండల పరిశీలకులుగా రావూరి. కృష్ణ, బుట్టాయగూడెం మండల పరిశీలకులుగా పాట్నాల. వెంకటేష్ బాబు, కొయ్యలగూడెం మండల పరిశీలకులుగా కర్ణం. పెద్దిరాజు, పోలవరం మండల పరిశీలకులుగా కిలారి. నాగ వెంకట సత్యనారాయణ, నియమించడం జరిగింది వీరి సమక్షంలో గ్రామ కమిటీలు మండల కమిటీలు నియమించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి శీలం. వెంకటేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షులు మొగపర్తి. సోంబాబు, సుంకవల్లి. సాయి, పారేపల్లి నరేష్, అమరవరపు. అశోక్, మునిశెట్టి. నాగు, యండ్రప్రగడ. శ్రీనివాసరావు, గద్దే. అబ్బులు, తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా గుంతకల్లు పట్టణం సోషల్ మీడియా కన్వీనర్ గా మద్దికేర ప్రతాప్ నియామకం



**గుంతకల్లు జూన్ 24 (ప్రజా జ్యోతి):** తాడేపల్లి వైఎస్ఆర్ సీపీ కేంద్ర కార్యాలయం నుండి మాజీ ముఖ్యమంత్రివర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు మరియు గుంతకల్లు మాజీ ఎమ్మెల్యే వై .వెంకట్రాంరెడ్డి ఆదేశాల మేరకు మద్దికేర ప్రతాప్ గుంతకల్లు వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా పట్టణ అధ్యక్షుడు నియమితుల య్యారు. పట్టణ సోషల్ మీడియా కన్వీనర్ గా నియమించినందుకు వైయస్ జగన్మోహన్ రెడ్డికి, మాజీ ఎమ్మెల్యే పై వెంకట్రామిరెడ్డికి మరియు వైఎస్ఆర్సిపి అనంతపురం జిల్లా ఉపాధ్యక్షు రాలు వై.నైరుతి రెడ్డికి, నియోజకవర్గ నాయకులు మంజునాథ్ రెడ్డికి మద్దికేర ప్రతాప్ ప్రత్యేకమైన ధన్యవాద ములు తెలియజేస్తూ,నాపై నమ్మకంతో ఈ పదవికి ఇచ్చినందు కు బాధ్యతతో పనిచేస్తానని అలాగే కూటమి ప్రభుత్వం చేస్తున్న అరాచకా లపై ఎప్పటి కప్పుడు సోషల్ మీడియా ద్వారా ఎత్తిచూపు తానని తెలియజేస్తూ అలాగే నాకు ఈ పదవి రావడానికి సహకరించిన నియోజకవర్గ నాయకులు ,కార్యకర్తలకు మద్దికేర ప్రతాప్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

# ఆశ కార్యకర్తల పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

వైద్య అధికారి డాక్టర్ గంగాధర్



**గుంతకల్లు జూన్ 24 (ప్రజా జ్యోతి):** గుంతకల్లు పట్టణ లో ఖాళీగా ఉన్న ఆశ కార్యకర్తల పోస్టులకు అర్హులైన వారు దరఖాస్తులు చేసుకోవాలని గుంతకల్లు పట్టణం పీపీ యూనిట్ వైద్యశాల వైద్య అధికారి డాక్టర్ గంగాధర్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ పట్టణంలోనే తిలక్ నగర్ యు పి హెచ్ సి (13వ సచివాల యం) లో 1,భాగ్యనగర్ యు పి హెచ్ సి (27వ సచివాలయం) ఆచారం కొట్టాల లో1, సత్యనారాయణ పేట యు పి హెచ్ సి (32వ సచివాలయం) ల లో 1 ఆశ కార్యకర్తల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన తెలిపారు. ఈ పోస్టుల కోసం సంబంధిత సచివాలయ పరిధిలో ఉన్న పదవ తరగతి చదివిన మహిళలు దరఖాస్తు లు చేసుకోవాలని ఆయన తెలిపారు. 25 సంవత్సరాల నుండి 45 సంవత్సరాలు లోపు వారు మాత్రమే దరఖా స్తు చేసుకోవాలని తెలిపారు. కావున దరఖాస్తు ఫారాలను సంబంధిత వార్డు సచివాల యాల్లోనే వార్డు హెల్త్ కార్యదర్శులకు ఈనెల 25వ తేదీ నుండి 30వ తేదీ సాయంత్రం 5.00 గంటల లోపు దరఖాస్తులు అందజేయాలని ఆయన తెలిపారు. ఈ అవకాశాన్ని అర్హులైన మహిళలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి



**తాళ్లపూడి, జూన్ 24, ప్రజాజ్యోతిన్యూస్** రాష్ట్ర ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా సంక్షేమ పథకాలు అందించే దిశగా ప్రభుత్వం పరిపాలన సాగిస్తుందని ఎంపీడీవో అన్నారు. ఈ నేపథ్యంలో ప్రజలకు అందించే సేవలలో అధికారుల అలసత్వం వద్దని మండలపరిషత్ కార్యాల యంలో ఏర్పాటు చేసిన సమావేశంలోతాళ్లపూడి ఎంపీడీఓ వేణు గోపాలరెడ్డి పేర్కొన్నారు. తాళ్లపూడి మండల గ్రామ పంచాయితీ కార్యదర్శులు (గ్రేడ్ 1 - 5), గృహ నిర్మాణశాఖఅధికారులు, ఆర్డబ్ల్యూఎస్, ఎంఈఓ లు, ఐ సి డి ఎస్ శాఖ, డిజిటల్ అసిస్టెంట్లు, వెల్ఫేర్ అసిస్టెంట్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు

# పాతపట్నం లో బిజెపి వికసిత్ భారత్ సంకల్ప సభ..





**పాతపట్నం జూన్ 24, ప్రజా జ్యోతి న్యూస్** పాతపట్నం మండల కేంద్రం కేఎస్ఎం ప్లాజాలో నిర్వహించిన నరేంద్ర మోడీ 11 సంవత్సరాల సుపరిపాలన, వికసిత్ భారత్ సంకల్ప సభ కార్యక్రమం బిజెపి మండల అధ్యక్షుడు పడాల షణ్ముఖరావు అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా, ముఖ్య అతిథి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సాగి కాశీ విశ్వనాథ రాజు హాజరయ్యారు. ప్రత్యేక అతిథిగా శ్రీకాకుళం జిల్లా బిజెపి అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు హాజరయ్యారు. ముఖ్య వక్త మాట్లాడుతూ 11 సంవత్సరాల సుపరిపాలన నరేంద్ర మోడీ గారు మన రాష్ట్రానికి ఎన్నో వేల కోట్ల నిధులు కేటాయించి ఈ రాష్ట్ర అభివృద్ధికి దోహద పడుతున్నారు అని, ఈ దేశ ప్రజలకు ఎనలేని సేవలు చేస్తున్నారని ఈ 11 సంవత్సరాల లో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చి ఆర్టికల్ 370 రద్దు గాని, ఒక వక్ఫ్ బోర్డు బిల్లు గాని,త్రిపుల్ గాని,అయోధ్య రామ మందిరం గాని,మొన్న జరిగిన ఆపరేషన్ సింధూర్ గాని,మహిళలకు 33% రిజర్వేషన్స్ గాని, ఎన్నో నిర్ణయాలు ఈ దేశం ప్రపంచ దేశాల్లో కన్నా అగ్రగామిగా ఉండడానికి ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో ప్రస్తుతం నాలుగో స్థానంలో ఉన్నాం అని,ముమ్ముందు ఆర్థిక వ్యవస్థలో మూడో స్థానం కూడా చేరుకోగలమని నరేంద్ర మోడీ ద్వారా అది సాధ్యమని అన్నారు. కాబట్టి ఈ రాష్ట్ర ప్రజలు బిజెపిని అధికారంలో తెచ్చుకోవాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు రాష్ట్ర సెల్స్ అండ్ డిపార్ట్మెంట్ ప్రబారి పైడి వేణుగోపాల్, ఈ కార్యక్రమ ఇంచార్జ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సలాన రాఘవ, రవితేజ డెవలపర్స్ ఎండి పోకతోట సింహాచలం, డాక్టర్ పైడి సింధూర,ఆక్సిఫోర్డ్ రాజు,డాక్టర్ గోకవలస రాజు, న్యాయవాది లూకాలపు యుగంధర్, టంకాల రామారావు, 5 మండలాల బిజెపి నాయకులు, కార్యకర్తలు,జిల్లా నాయకులు, కార్యకర్తలు, మోర్చాలా నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు.

# పట్టా భూముల్లో ఇసుక తవ్వకాలకు ప్రజాభిప్రాయ సేకరణ





**తాళ్లపూడి,జూన్24, ప్రజాజ్యోతి న్యూస్** తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం తాళ్లపూడి మండలం ప్రక్కిలంక గ్రామ పంచాయతీలో ఇసుక ర్యాంపు నిమిత్తం ఆర్డీవో రాణి సుస్మిత ఆధ్వర్యంలో ప్రజాభిప్రాయ సేకరణ మంగళవారం నిర్వహించారు. ప్రక్కిలంక పట్టా భూములకు సంబంధించి 32 హెక్టార్లల లో ఇసుక తవ్వకాలు నవంబర్ లో జరుపుటకు అనుమతి కొరకు ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహించడం జరిగిందని ఆర్డీవో తెలిపారు. గత నెలలో జరిగినటువంటి ప్రజాఅభిప్రాయ సేకరణలో పలువురు తెలియజేసిన సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఇసుక ర్యాంపుల వలన వాహనదారులు కొన్ని ఇబ్బందులు ఎదుర్కొంటున్న ట్లుగమనించామని ఈనెల 29వ తారీకు వరకు ప్రజాభిప్రాయ సేకరణ కొనసాగుతుందని, ప్రజలు ఎదుర్కొంటున్న ఎటువంటి సమస్యనైనా నిరభ్యంతరంగా తెలియపరచవచ్చునని అన్నారు. కొవ్వూరు నుండి తాడిపూడి వరకు రోడ్లపై ఉన్న ఇసుకను మరియు మట్టిని తొలగించడం జరుగుతుందని అన్నారు. ప్రక్కిలంక గ్రామానికి చెందిన ముళ్ళ మల్లి బాబు మాట్లాడుతూ రాబోయే పుష్కరాలకు ఇసుక ర్యాంపుల వల్ల నదీ స్నానానికి వెళ్లే భక్తులకు ఇబ్బందులు ఉంటాయనితనఅభిప్రాయాన్ని వెలిబుచ్చారు. భక్తులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటామని, ప్రజలవద్దఅభిప్రాయాలు రికార్డ్ చేసుకుని కొద్ది రోజులలో వివరణ ఇస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఓ తో పాటు పర్యావరణ శాఖ అధికారి ఈ ఈ ఎం పి ఎస్. శంకర్, మండల తాసిల్దార్ లక్ష్మీ లావణ్య, ఆర్. ఐ. రామకృష్ణ, వీఆర్వో విజయ కుమారి మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

## ముకెల్ల గ్రామం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమం



**ప్రజా జ్యోతి తుగ్గలి** తుగ్గలి మండల పరిధిలోని ముకెల్ల గ్రామం నందు పొలం పిలుస్తుంది కార్యక్రమంలో నిర్వహించడం జరిగింది. ఈ సభకు ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ రామచంద్ర గారు, నాయకులు, గ్రామ రైతులు మరియు మండల వ్యవసాయ అధికారి సురేష్ బాబు గారు హాజరయ్యారు. రైతు సేవా కేంద్రం యందు మీటింగ్ జరిపారు.అందులో భాగంగా రాయితీపై ప్రభుత్వం పంచుతున్న వేరుశనగ విత్తనాల గూర్చి తెలియజేశారు. అలాగే అన్నదాత సుఖీభవ అర్హుల జాబితా గూర్చి మరియు అన్నదాత సుఖీభవ పై ఉన్న రైతుల సందేహాలను వివరించారు. అలాగే గ్రామంలో కౌలుకు తీసుకుంటున్న రైతులను కౌలు కార్డు తీసుకోవాల్సిందిగా అలాగే కౌలు కార్డు యొక్క ఉపయోగాలను తెలియజేశారు. అనంతరం మండల వ్యవసాయాధికారి సురేష్ బాబు గారు గ్రామ రైతులతో కలిసి ముక్కెల్ల గ్రామంలోని పొలాలలో ఉన్న పంటలను పరిశీలించి రైతులకు ఎరువులు మరియు సస్య సంరక్షణ చర్యలు గూర్చి వివరించారు. అలాగే ఈ కార్యక్రమంలో భాగంగా ఏ ఈ ఓ మల్లేష్ మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు తిమ్మప్ప తదితరులు పాల్గొన్నారు.

# తీర గ్రామాల మత్స్యకారులకు కలెక్టర్- ఎస్పి హామీ



### ఆక్రమణదారులపై విచారణకు ఆదేశం

**బాపట్ల జూన్ 24 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** ఈపురుపాలెం కాల్వను పూడ్చి పడవల రాకపోకలకు ఆటంకం కలిగిన అంశంపై కలెక్టర్ జె. వెంకట మురళి స్పందించారు. మత్స్యకారుల ఆందోళనతో ఆయా గ్రామాల ప్రతినిధులతో అత్యవసర సమావేశం నిర్వహించిన ఆయన, కాల్వలోని అడ్డురాళ్లను తక్షణమే తొలగించి, చేపల వేటకు ఎలాంటి ఆటంకం లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.కలెక్టర్ తెలిపిన వివరాల ప్రకారం, ఈ కాల్వపై 2,500 పడవలతో 20 వేల కుటుంబాలు జీవనం సాగిస్తున్నాయని, కాల్వ ప్రవాహాన్ని అడ్డుకునేలా కొన్ని వ్యక్తులు 500 టన్నుల ఇసుకను అక్రమంగా వేసారని పేర్కొన్నారు. చట్టరీత్యా ఈ వ్యవహారంపై మల్టీడిపార్టుమెంటల్ కమిటీ ఏర్పాటు చేసి నెలలోగా నివేదిక ఇవ్వాలని ఆదేశించారు. ఈ కమిటీలో ఆర్డీవో, మత్స్య శాఖ, జల వనరులు, కాలుష్య నియంత్రణ మండలి తదితర శాఖలతో పాటు మత్స్యకార ప్రతినిధులు ఉండనున్నారు.కాల్వపై అక్రమ పనులు చేస్తే సీఆర్‌జెడ్ చట్టం ప్రకారం క్రిమినల్ చర్యలు, అవసరమైతే కేసుల నమోదు కూడా జరుగుతుందని కలెక్టర్ హెచ్చరించారు. మత్స్యకారులపై నమోదైన కేసులు ఉపసంహరిస్తామని హామీ ఇచ్చారు. పూడ్చిన కాల్వను తిరిగి యథాస్థితికి తీసుకొచ్చే చర్యలు చేపడతామని జిల్లా కలెక్టర్ తెలిపారు. జిల్లా ఎస్పీ తుషార్ డూడి మాట్లాడుతూ, బోట్ల రాకపోకలు పునరుద్ధరించే దిశగా చట్టపరమైన అన్ని చర్యలు తీసుకుంటామని తెలిపారు. సాయంత్రం కల్లా పరిస్థితిని అదుపులోకి తీసుకొస్తామని పేర్కొన్నారు. మత్స్యకారులకు అన్యాయం జరగకుండా పోలీస్ శాఖ పూర్తిగా అప్రమత్తంగా ఉందని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించినవారిపై తగిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. ప్రతి మత్స్యకార కుటుంబం భద్రంగా, ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు పోలీసు శాఖ అన్ని విధాలుగా మద్దతుగా ఉంటుందని జిల్లా ఎస్పీ తెలియజేశారు.ఈ సమావేశంలో మత్స్యకార ప్రతినిధులు రాజశేఖర్, నాగార్జున, ఆర్.ఎం. శీలం పాల్గొని, తీరప్రాంతాలపై ఆక్రమణలు, వారి జీవనాధారంపై ప్రభావం విషయాల్లో ఫిర్యాదులు అందజేశారు. అధికారుల తక్షణ స్పందనపై సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి గంగాధర్ గౌడ్, ఆర్డీవో గ్లోరియా, అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బ్లాక్ బర్లీ కొనుగోలు కేంద్రాలు పెంపు

రైతులకు కలెక్టర్ భరోసా



**బాపట్ల జూన్ 24 (ప్రజా జ్యోతి జిల్లా స్టాఫ్ రిపోర్టర్)** జిల్లాలో బ్లాక్ బర్లీ పొగాకు కొనుగోలును వేగవంతం చేయాలని కలెక్టర్ జె. వెంకట మురళి అధికారులను ఆదేశించారు. మంగళవారం జరిగిన వీక్షణ సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న 3 కొనుగోలు కేంద్రాలను 8కి పెంచేలా ప్రతిపాదనలు సిద్ధం చేయాలని, అలాగే రోజువారీ కొనుగోలు పరిమితిని 30 మెట్రిక్ టన్నుల నుంచి 50 మెట్రిక్ టన్నులకు పెంచాలని సూచించారు.ప్రతి రైతు నుండి ఒక్క ఆకు అయినా ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది అని కలెక్టర్ స్పష్టం చేశారు. రైతులు సీఎం యాప్‌లో పేర్లు నమోదు చేసుకోవాలని, ఇప్పటికే 7270 మంది రైతులు నమోదయ్యారని, వీరి నుండి 24వ తేదీ నుంచి 28వ తేదీ వరకు 97 మందికి కొనుగోలు తేదీలు కేటాయించారని తెలిపారు.
ఈ సమావేశంలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరు సాంబశివరావు పాల్గొన్నారు. ప్రభుత్వమే మొట్టమొదటిసారిగా పొగాకును కొనుగోలు చేస్తోందని వారు తెలిపారు. ఇందుకు ?273.17 కోట్లు మంజూరయ్యాయని, ఇందులో ?100 కోట్లు తక్షణమే విడుదలయ్యాయని తెలిపారు. కొనుగోలు తర్వాత 48 గంటల్లోనే డబ్బులు రైతుల ఖాతాల్లోకి జమవుతాయని స్పష్టం చేశారు.రైతులకు ఎటువంటి ఇబ్బంది లేకుండా, ప్రశాంతంగా పొగాకును కేంద్రాలకు తీసుకువచ్చాలా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు. వచ్చే సంవత్సరం బ్లాక్ బర్లీ సాగును తగ్గిస్తూ ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులను ప్రోత్సహించాలన్నారు.అలాగే గ్రామాల్లో చెత్త తొలగింపునకు చర్యలు తీసుకుంటున్నట్టు కలెక్టర్ తెలిపారు. జూన్ 21 నాటికి చెత్త కనిపించకూడదని, వాడే చెత్తను వేరుచేసి ఎరువులుగా తయారు చేసి అమ్మాలన్నారు. చెత్త కనిపించినచో సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
ఈ సమావేశంలో మార్క్ ఫెడ్ ఏడి కరుణశ్రీ, వ్యవసాయ శాఖ అధికారి రామకృష్ణ, ఉప కలెక్టర్ లవన్న, కో-ఆపరేటివ్ అధికారి శ్యాంసున్ తదితరులు పాల్గొన్నారు

## గ్రామ సమస్యలపై జనవాణి లో వినతి పత్రం అందజేత



**తాళ్లపూడి, జూన్ 24, ప్రజా జ్యోతి న్యూస్** తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామానికి కాపు కళ్యాణ మండపం కేటాయించాలని, అలాగే గ్రామ నడిబొడ్డులో ఉన్న పెద్ద చెరువు మరియు సుగంది చెరువులు గుర్రపు డెక్కతో నిండి ప్రమాదకరంగా మారిందని దానిని శుభ్రం చేయాలని, అలాగే గ్రామాలలో పలు ప్రదేశాలలో డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదని వినతి పత్రాన్ని జనవాణి కార్యక్రమంలో అందించినట్లు జనసేన గ్రామ కమిటీ అధ్యక్షులు నామన చిన్న బూరయ్య తెలిపారు. ప్రజా సమస్యలపై స్పందిస్తూ, ప్రజా సమస్యలు తీరుస్తున్న జనసేన కేంద్ర కార్యాలయం మంగళగిరిలో నియోజకవర్గ ఇన్‌చార్జ్ టి. వి. రామారావు సమక్షంలో తెలియచేయడం జరిగిందని బూరయ్య తెలిపారు

## మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల రిలే నిరాహార దీక్షకు సిపిఐ సంపూర్ణ మద్దతు



**గుంతకల్లు జూన్ 24 (ప్రజా జ్యోతి):** మున్సిపాలిటీలో వివిధ భాగాలలో ఏళ్ల తరబడి విధులు నిరుస్తున్నప్పటికీ తమకు వేతనాలు పెంచడం లేదని, తమకు ఉద్యోగ భద్రత కల్పించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు మున్సిపల్ ఇంజనీరింగ్ కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మికులు జేఏసీ ఆధ్వర్యంలో చేపట్టినట్లు వంటి సమ్మె మంగళవారం 20వ రోజుకు చేరుకుంది. ఈ సమ్మెకు సిపిఐ పార్టీ తరపున సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ బి గోవిందు,సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి వీరభద్ర స్వామి, సిపిఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి బి.మహేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి ఎస్ గోపీనాథ్,సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి ఎస్ఎండి గౌసు,సిపిఐ రూరల్ కార్యదర్శి రాము రాయల్, సిపిఐ రూరల్ సహాయ కార్యదర్శి రామాంజనేయులు,ఏఐటీయూసీ మండల అధ్యక్ష కార్యదర్శి టి సురేష ఈశ్వరయ్య, ప్రజానాట్య మండలి అధ్యక్ష కార్యదర్శులు ప్రసాదు,పుల్లయ్య,ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు రోహిత్ దీక్ష శిబిరం వద్దకు చేరుకొని సంపూర్ణ మద్దతు తెలియజే యడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గుంతకల్లు పట్టణం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట దాదాపు 20 రోజుల నుంచి మున్సిపా లిటీ ఇంజనీరింగ్ కాంట్రాక్ట కార్మికులు వినతి పత్రాలు ద్వారా మరియు రిలే దీక్షల చేపట్టినా గాని ప్రభుత్వానికి చలనం లేకపోవడం వల్ల సమ్మెకు వెళ్లడం జరిగింది. కావున ప్రజా ప్రతినిధులు వెంటనే వీరి యొక్క సమస్య లను పరిష్కరించే దిశలో ప్రయత్నం చేయాలని వీరి డిమాండ్స్ ఏవైతే ఉన్నాయో వెంటనే నెరవేర్చాలని కోరుచున్నాము, సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం 26,000 ఇవ్వాలని, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ కార్మికుల ఉద్యోగ భద్రత కల్పించి వారిని రెగ్యులేషన్స్ చేయాలని. ఎమ్మెల్యేలు ఎంపీలు యొక్క జీతాలు పెంచే విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకుంటుం ది తప్ప ప్రజల కోసం పనిచేసే టువంటి కార్మికుల యొక్క జీతాలు పెంచాలంటే మాత్రం చాలా నిర్లక్ష్యంగా వ్యవహరి స్తుంది.గత ప్రభుత్వంలో కూడా ఇదే విధంగా మోసపోయిన ఈ కార్మికులకు ఈ కూటమి ప్రభుత్వంలోనైనా న్యాయం జరగాలని సిపిఐ పార్టీగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు డైమండ్నూరు,మల్లయ్య, వినోదు,నాగేంద్ర,గడ్డం భాష, పాత గుంతకల్లు ఆమాలీలు మున్సిపాలిటీ యూనియన్ నాయకులు నరసయ్య. ట్రాన్స్పోర్ట్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s Sai Krishna Publications, Owned by M/s Sai Krishna Publications Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at Plot No. 3, Flat No.13, Surya Saroj Apartments, HUDA Complex, Saroornagar Ranga Reddy District.(Hyd) - 500 035, Telangana. Editor : V. SRINIVAS REDDY, cell:9440231967 RNI No. APTEL/2010/36516, prajajyothiadilabad@gmail.com